కర్నూలు I నంద్యాల

వార్త

4 మార్చి , 2024 సోమవారం పేజీలు 4


# హంస వాహనంపై.. ఆదిదంపతుల విహారం..!



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి03, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో మహాశివరాత్రిని పురస్కరించుకోని నవాహ్నిక దీక్షతో పదకోండు రోజులపాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మూడవ రోజైన ఆదివారం నాడు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్టానాలు, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రవాలు ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలు, జపానుష్టానాలు, రుద్రపారాయణలు హోమాలు జరిపించ బడ్డాయి. ఈబ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా ఆదివారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు హంసవాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారం మండపంలో హంసవాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామొత్సవం జరిగింది. ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమైన గ్రామోతస్వం, గంగధర మండపం మీదుగా నందిమండపం, బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు కోనసాగింది. హంసవాహనంపై దర్శనమిచ్చిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను భక్తులు కన్నులారా దర్శించుకోని నీరాజనాలు సమరిృంచారు. గ్రామొత్సవంలో కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు దంపతులు, ట్రస్టబోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, అధికారులు, అర్చకస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యాలో పాల్గోన్నారు.

## మండలంలో బుగ్గన.. సుడిగాలి పర్యటన..!

- రూ.62కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం
- రూ.8కోట్ల పనులకు మద్దిలేటిస్వామి, ముచ్చట్ల ఆలయాల్లో భూమిపూజ



**బేతంచెర్ల, మార్చి3, ప్రభాతవార్త:**

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదివారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి రూ.62కోట్ల విలువైన కీలక అభివృద్ధి పనులను ప్రారంభించడంతోపాటు రూ.8కోట్ల విలువైన మద్దిలేటిస్వామి, ముచ్చట్ల ఆలయాల్లోని వివిధ పనులకు నంద్యాల పార్లమెంట్ సభ్యుడు పోచా బ్రహ్మానందరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయాశాఖల ఉన్నతాధికారులతో కలిసి భూమిపూజ చేసి ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. పట్టణం నుండి కొలుములపల్లె మీదుగా రామళ్లకోట వరకు రూ.41.94కోట్లతో 23కిలో మీటర్ల మేర వేసిన డబుల్‌రోడ్డును మంత్రి ప్రారంభించారు. అలాగే ఈరాయిపల్లె గ్రామానికి రూ.2.35కోట్లతో 2.45కిలోమీటర్ల మేర వేసిన రోడ్డును ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన 17ఏళ్ల అనిత అనే మానసిక దివ్యాంగురాలిని ఆదుకుంటామని మంత్రి ఆ కుటుంబానికి హామీ ఇవ్వడంతోపాటు అనితకు పెన్షన్‌ను ఆమె తల్లికి ఇంటిపట్టా తక్షణమే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మద్రికుంట గ్రామంలోకి చేరుకునేందుకు రూ.75లక్షలతో వేసిన అప్రోచ్‌రోడ్డును ఆయన ప్రారంభించారు. అలాగే గూటుపల్లె నుంచి శ్రీ పాలుట్ల రంగస్వామి ఆలయం వరకు రూ.6.50కోట్లతో 6కిలో మీటర్ల మేర వేసిన రోడ్డును ఆయన ప్రారంభించడం జరిగింది. అనంతరం మద్దిలేటి స్వామిలో పర్యటక శాఖ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో రూ.6కోట్లతో భక్తుల సౌకర్యార్థం పర్యటక వసతుల అభివృద్ధి పనులకు భూమిపూజ చేయడం జరిగింది. ఇందులో స్వామి వారి పాదం ఆకారంలో వసతి సముదాయానికి భూమిపూజ చేశారు. అలాగే ముచ్చట్ల మల్లికార్జున స్వామి ప్రాంగణంలో ఆలయ గాలిగోపురం, ఫ్లోరింగ్, కాలక్షేప మండపం, దేవత కళ్యాణ మండపం, తేరు పునరుద్దరణ..

2లో

# జగనన్న ఇళ్లు.. గాల్లో మేడలు..!

- నాలుగు సంక్రాంతులు ముగిసినా..పేదోడికి అందని ద్రాక్ష..!
- జగనన్న నా ఇల్లు యాడన్నా..అంటున్న లబ్దిదారులు..

**ఆదోని, ప్రభాతవార్త :**

వైకాపా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదవాడికి సొంతింటి కల నెరవేర్చాలంటూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినటువంటి జగనన్న కాలనీలు నేడు ఆదోనిలో మాత్రం జగనన్న ఇళ్లు..గాల్లో మేడలు..అన్నచందంగా నిర్మాణమవుతున్నట్టు చెప్పుకోవచ్చు. వివరాల్లోకి వెళితే ఆదోని పట్టణం అర్బన్ లేఔట్ మండగిరి పంచాయతీలో జగనన్న కాలనీ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2020 జనవరి మాసంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదవాడికి ఇల్లు అనే కార్యక్రమం క్షేత్రస్థాయిలో ఎన్నో హంగులు,ఆర్బాటాలతో ఏర్పాటు చేసిన విషయం పాఠకులు,ప్రజలకు విధితమే. ఈ మేరకు ఆదోని అర్బన్‌లో సుమారు 187.83ఎకరాల్లో ,10046 ఖాళీ స్థలాల పట్టాలు వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు ఆదోని శాసనసభ్యుల చేతుల మీదుగా అందచేసి,ఆనాడు అధికార గణం, యంత్రాంగం ఇది పేదల ప్రభుత్వం,పెత్తందార్ల ప్రభుత్వం కాదు అంటూ భారీఎత్తున ఊదరగొట్టారు. ప్రస్తుతం ఆదోని జగనన్న కాలనీ విషయానికి వస్తే..?ఊయల ఊగి ఊగి ఉన్న చోటుకే వచ్చి ఎలా ఆగిపోతుందో అన్నచందంగా ఉన్నాయి. ఇంటి నిర్మాణాలు ఏళ్లు గడుస్తున్నా కనీసం పూర్తిస్థాయిలో పదుల సంఖ్యలో కూడా నిర్మాణాలు చేపట్టక పేదోడి సొంతింటి కల అందని ద్రాక్షగా మిగిలిపోయిందని తెలుస్తుంది.



ఇంటి నిర్మాణాలు ప్రైవేటు గుత్తేదారుడు చేతిలో మొదటి విడతగా 5వేల ఇళ్ల నిర్మాణాలకు గాను లబ్దిదారు లందరితో ఒకే బ్యాంకులో ఖాతాలు తెరిచి పోస్టెడ్ అకౌంట్ ద్వారా, ప్రభుత్వం అందిస్తున్న బిల్లులు మింగేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇళ్ల నిర్మాణంపై సరైన స్పష్టత లేక అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు అధికార యంత్రాంగం మసిపూసి మారేడుకాయ చేశారని చెప్పొచ్చు. ప్రస్తుతం గుత్తేదారుడి దందా జగనన్న కాలనీలో నడుస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం గుత్తేదారులందరు చేయిచేయి కలిపి జగనన్న బిల్లులు ప్రజా ధనానికి చిల్లులు అనే గొప్ప కార్యక్రమం ఆదోనిలో...

• వివరాలు 2లో

## ఎన్సీసీ - సీ పరీక్ష

**కర్నూలు, మార్చి 03, ప్రభాతవార్త :**

ఎన్సీసీలో చేరిన విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని ఎన్సీసీ అధికారి కల్నల్ జోబి ఫిలిప్స్ కర్నూలు లో తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్సీసీ - సీ సర్టిఫికెట్ కు సంబంధించిన పరీక్షను ఆదివారం నిర్వహించారు. అందులో భాగంగా కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న 400 మంది సి సర్టిఫికెట్ ఎన్సీసీ విద్యార్థులకు కర్నూలు లోని మెడికల్ కళాశాల ఆడిటోరియంలో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు సంబంధించి ఎన్సీసీ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ పరీక్ష కొనసాగుతుంది. ఎన్సీసీ సర్టిఫికెట్ పొందిన విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని కల్నల్ ఫిలిఫ్స్ అన్నారు. ఎన్సీసీలో చేరిన విద్యార్థులకు జీవితంలో ఉత్తమ పౌరులుగా ఎలా నడుచుకోవాలో వారికి శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు



# జగన్‌ను సాగనంపేందుకు సమిష్టిగా పనిచేయండి

- : కార్యకర్తల సమావేశంలో కోట్ల సూర్య పిలుపు
- : ఒకటే నినాదం డోన్‌లో టిడిపి జెండా ఎగరాలి
- : ఏసమస్య వచ్చినా నేనుంటానన్న తనయుడు రఘుబాబు



**డోన్, మార్చి 3, ప్రభాతవార్త**

పూర్తిగా రాష్ట్రాన్ని భ్రష్టుపట్టంచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పదవిలోనుంచి దించేంతవరకు ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేసి డోన్ నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేయాలని మాజీ కేంద్రమంత్రి, టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని సాయిఫంక్షన్ హాల్‌లో ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలు, డోన్ పట్టణానికి సంబందించిన ఎన్నికల కార్యచరణ కార్యక్రమాన్ని కోట్ల సూర్య ఆద్వర్యంలో పార్టీ బాద్యులు చేపట్టారు. పార్టీ బిసి సాదికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్రికె ఫనిరాజ్, వలసల రామక్రిష్ణ, పార్టీ మండల బాద్యులు శ్రీనివాసులు, ప్యాపిలి రామసుబ్బయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిఇ కేశన్నగౌడ్ తదితరులు కార్యచరణ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఆలా మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో టిడిపి లీగల్‌సెల్ కన్వీనర్ అడ్వకేట్ శ్రీనివాసభట్ సమక్షంలో కోట్ల సూర్యను కలిసి తమ సంపూర్ణమద్దతును తెలియజేసారు. ఈ సందర్భంగా కొత్తగా జనసేనలోకి వచ్చిన యువతకు కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తారకరామానగర్‌కు చెందిన యువకులు యూత్‌లీడర్ రవీంద్ర, అజీస్, ఖాదీర్‌ల ఆద్వర్యంలో కోట్ల తనయుడు కోట్ల రాఘవేంద్రరెడ్డిని కలిసి తమ సంపూర్ణమద్దతును తెలియజేసారు. కోట్ల సూర్య విజయానికి పనిచేస్తామని తెలియజేసారు. ఈసందర్భంగా కోట్ల సూర్య మాట్లాడుతూ ఎన్నికల పూర్తయ్యేంతవరకు ఒక యజ్ఞంలా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు. ఎటువంటి సమస్య వచ్చినా అండగా వుంటూ వాటి పరిష్కారానికి కృషిచేస్తానని రఘుబాబు బరోసా కల్పించారు. సమావేశంలో పార్టీ నాయకులు మద్రి రమణ, ఓంప్రకాష్, కొత్తపల్లి రంజిత్, హైకోర్టు రిటైర్డ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణార్జునరెడ్డి, సీనియర్ న్యాయవాది నల్లమేకలపల్లి భాస్కర్‌రెడ్డి, కన్నపుకుంట విష్ణు, గోవిందరెడ్డి, అలేబాద్ పరమేష్, చంద్రపల్లి ఆచారి, కిరణ్‌యాదవ్, పాతపేట సుదీష్‌రాజ్, దర్మారం సంజీవ, గోసానిపల్లి మల్లయ్య, కొచ్చెర్వు అశోక్, చంద్రపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం విజయం కోసం ప్రతిఒక్కరు కష్టపడాలి : టీజీ భరత్

**కర్నూలు న్యూసిటి, మార్చి 3, ప్రభాతవార్త:**

రానున్న 40 రోజులు నాయకులు, కార్యకర్తలు కష్టపడి తనను గెలిపిస్తే 5 సంవత్సరాల పాటు ప్రజలకు మంచి భవిష్యత్తు అందిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. ఆదివారం మౌర్యఇన్‌లో బంగారుపేటకు చెందిన వైసీపీ నాయకుడు ఎలియా తెలుగుదేశం పార్టీలో చేరారు. టీజీ భరత్..ఎలియాతో పాటు బంగారు పేటకు చెందిన యువకులు, మహిళలకు కండువాలు వేసి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. అనంతరం టీజీ మాట్లాడుతూ టిడిపికి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందన్నారు. పార్టీలో చేరిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతిఒక్క నాయకుడు కార్యకర్త విజయం కోసం కష్టపడాలని సూచించారు. వైసీపీ నాయకుల నాటకాలు నమ్మకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రజలకు ఎంతమాత్రం మేలు చేయని వైసీపీ నాయకులు మాటలను కోటలు దాటిస్తారన్నారు. టిడిపి పార్టీని గెలిపిస్తే ప్రజల భవిష్యత్తు ఎంతో బాగుంటుందని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రజాప్రభుత్వం వచ్చినట్లే అన్నారు. ఇక కర్నూలులో తనను గెలిపిస్తే ప్రజల కష్టాలు తీరుస్తానని హామి ఇచ్చారు. ప్రత్యేక ప్రణాళికతో నగరాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో రవి, ప్రభాకర్, దేవదానం, మహేష్, పవన్, ప్రభావతి, ధనలక్ష్మీ, నాగలక్ష్మీ, శివమ్మ, దానమ్మ, మంజుల తదితరులున్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు శ్రీనివాసరెడ్డి, సురేష్, పురశోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీల సంక్షేమమే వైసిపి లక్ష్యం

**- ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి**

**ఆత్మకూరు మార్చి3, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో మైనార్టీల సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం ముందుంటుందని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎథిక్స్ కమిటి చైర్మన్, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని నూతనంగా నిర్మించిన షాధిఖాన భవనంను ప్రారంభించేందుకు పెద్దఎత్తున్న కార్యక్రమాని చేపట్టారు. ముందుగా మైనార్టీలతో కలసి ర్యాలీగా తరలి వచ్చారు. బైక్ ర్యాలీ నిర్వహించి యువతకు ఉత్సహం నింపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వైసిపి ముఖ్య నేతలు, ఎంఎల్‌సి ఇసాక్‌తో పాటు పలువురు కీలకమైన వైసిపి మైనార్టీలు హాజరైయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి కోసం సొంత నిధులను కేటాయించి ఇచ్చిన మాటను నేరవేర్చే విదంగా ముందుకు తీసుకెళ్లడమే తమ ఆశయమని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీల సంక్షేమం కోసం పెద్దపీఠ వేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి, సమన్వయకర్త శిల్పా భూవనేశ్వరరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్ మహ్మద్, వైసిపి మైనార్టీ యువ నాయకుడు శివపురం తబ్రేష్, పట్టణ అధ్యక్షులు ఎన్ఎస్ సయ్యద్‌మీర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు దరగమ్మ, పరిమళ, రవణమ్మ, మేరమ్మ, షఫివూన్, తదితరులు పాల్గోన్నారు.




## పోలియో చుక్కలు తప్పనిసరి

**- కలెక్టర్ డా.జిసృజన**

**కర్నూలు, మార్చి 03, ప్రభాతవార్త :**



జిల్లాలో జీరో నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు నగరం ఏ క్యాంప్ లోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 0-5 సంవత్సరాలలోపు చిన్నారులకు జిల్లా కలెక్టర్ పల్స్‌పోలియో చుక్కల వేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేసి చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. . 5 సం.లోపు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని అది మనందరి బాధ్యత అని అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో నూరుశాతం లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లాలో 3,48,071 మంది 5 సంవత్సరాల లోపు పిల్లలకు 1600 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని , అదే విధంగా ప్రయాణంలో ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయుట కొరకు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలలో 52 కేంద్రాలు ఏర్పాటు చేసామని తెలియ చేసారు. ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు, సంచార జాతుల గుడారాలు వంటి హై రిస్క్ ప్రాంతాలలో ఉన్న 5సం లోపు పిల్లలకు పోలిచుక్కలు వేయుటకు 63 మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయుదురని తెలిపారు. ఏదేనీ కారణం చేత పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలకు ఈనెల 4, 5 మరియు 6 వ తేదీలలో ఇంటింటికీ వైద్య బృందాలు తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో స్టేట్ నోడల్ ఆఫీసర్ రవీంద్రా రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ రామగిడ్డయ్య, డీఐఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డీఈఓశామ్యూల్ ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





















# జగనన్న ఇళ్లు..గాల్లో మేడలు..!

(మొదటి పేజీ తరువాయి ) :

కొనసాగుతుందని చెప్పకనే... చెప్పొచ్చు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షిస్తున్నామని వచ్చినవారందరు కాంతిచిత్రాలు తీసుకుంటూ చుట్టం చూపుగా చూసెలుతున్నారు కానీ రోజుకు ఎన్ని బేస్‌మెంట్ స్థాయికి వచ్చాయి..ఎన్ని నిర్మాణాలు జరుగుతున్నాయి.. రోజుకు 5నుంచి 10వరకు కేవలం 3అడుగుల ఎత్తు మాత్రమే నిర్మిస్తే మాత్రం 10వేల ఇళ్ల నిర్మాణం ఎన్ని సంత్సరాల కాలం పడుతుందని తెలియకపోవడం అధికారుల,పాలకుల నిర్లక్ష్యానికి చేతకాని తనానికి నిదర్శనంగా నిలిచిందనడంలో నిజంలేకపోలేదు. నాలుగు సంక్రాంతి పండుగలు ముగిసినా పదుల సంఖ్యలో పూర్తిగా ఇళ్ల నిర్మాణానికి నోచుకోలేని పరిస్థితి తెచ్చారంటే అధికారులు,పాలకులు,గుత్తేదారుల వలన ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనంగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహం లేకపోలేదు. లబ్దిదారులు సైతం నిర్మాణాలు జరిగే ప్రదేశాన్ని చూసి జగనన్న నా ఇల్లు యాడన్న అంటూ వెతుక్కుంటున్నారు..!

**ఇది ముమ్మాటికి వైకాపా ప్రభుత్వ వైఫల్యం : మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నూరం భాస్కర్‌రెడ్డి**

పేదల సొంతింటి కల నెరవేర్చడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గతంలో మా తెదేపా ప్రభుత్వం 80శాతంపైగా తమ అధినాయకుడు చంద్రబాబు టిడ్కో ఇల్లు పూర్తి చేస్తే,20శాతం పనులు కూడా పూర్తి చేయలేని చేతకాని ప్రభుత్వంగా వైకాపా చరిత్రకెక్కింది. పేదలకు టిడ్కో ఇల్లు ఇవ్వకపోగా,జగనన్న కాలనీ అంటూ మసిపూసింది. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైకాపాను నమ్మే ప్రసక్తే లేదని రానున్నది మా ప్రభుత్వం,ఉమ్మడి ప్రజా ప్రభుత్వం,ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేసి తీరుతామని అన్నారు.

## మండలంలో బుగ్గన.. సుడిగాలి పర్యటన..!

(మొదటి పేజీ తరువాయి ) :

పనులకు ఆర్థిక మంత్రి భూమిపూజ చేయడం జరిగింది.అలాగే బిల్లసర్గం గుహల వద్ద నుండి బనగానపల్లె మండలం రామకృష్ణాపురం వరకు రూ.9.35కోట్లతో పూర్తిచేసిన రహదారిని మంత్రి ప్రారంభించడం జరిగింది.ముందుగా కొలుములపల్లె రహదారిలోని చౌడేశ్వరిమాతను దర్శించుకున్నారు.అలాగే ముచ్చట్ల మల్లికార్జునస్వామి,మద్దిలేటిస్వామి ఆలయాల్లోను ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివార్ల తీర్థప్రసాదాలను,మెమొంటోలను ప్రధాన అర్చకులు,వేదపండితులు మంత్రికి,ఎంపికి,జెడ్పీ చైర్మన్‌కు అందజేశారు.ఆయా కార్యక్రమాల్లో మద్దిలేటిస్వామి ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రామచంద్రుడు,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,రాష్ట్ర గిడ్డంగులశాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి,డోన్ ఆర్డీవో మహేశ్వరరెడ్డి, తహసీల్దార్ జీవన్‌చంద్రశేఖర్,మద్దిలేటిస్వామి ఈవో రామాంజనేయులు, దేవాదాయశాఖ జ్యువెలరీ ఇన్‌స్పెక్టర్ పాండురంగారెడ్డి,ముచ్చట్లస్వామి ఈవో మద్దిలేటి,మోహన్‌రెడ్డి, పర్యటకశాఖ అధికారులు ఈశ్వరయ్య,చంద్రమౌళీశ్వరరెడ్డి, గుత్తేదారులు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,నాయకులు, పాల్గొన్నారు.

## వేదిక గణితంలో ప్రతిభచాటిన బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు

**చాగలమర్రి,మార్చి3,ప్రభాతవార్త:** స్థానిక పాతబస్టాండ్ సమీపంలో ఉన్న అజీమ్ బ్రిలియంట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశ్వం ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో కడప జోన్ స్థాయిలో జరిగిన వేదిక్ గణితం ప్రతిభ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు.పాఠశాల విద్యార్థులు 8వ తరగతికి చెందిన సి.దేదీత్య రెండవ స్థానం కైవసం చేసుకుని జోనల్ స్థాయిలో గుర్తింపు పొంది అలాగే పాల్గొన్న ఆరు మంది విద్యార్థుల్లో 9వ తరగతి విద్యార్థులు మాబుషాన్ ఐదవ స్థానం,సుమేరా ఆరవ స్థానం,7వ తరగతి విద్యార్థి యశశ్విని,8వ తరగతి విద్యార్థిని సాహితీ,10వ తరగతి విద్యార్థిని కావ్యా 11వ స్థానంలో నిలిచారు.పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఎస్.అన్సర్ బాషా విద్యార్థులకు వేదిక్ గణితం చెప్పిన ఉపాధ్యాయులు సతీష్ కుమార్,కళ్యాణిలను అభినందించారు.ఈ ప్రతిభ పోటీల్లో పాల్గొనడానికి ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులను అభినందించారు.

## టంగుటూరు గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ

**బనగానపల్లె,మార్చి3,ప్రభాతవార్త:** మండలంలోని టంగుటూరు గ్రామంలో నందివర్గం ఎస్ఐ సి.తిరుపాలు గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపాలు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల తరుణంలో గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకూడదన్నారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని ఆయన హెచ్చరించారు.సారా,పేకాట వంటి వాటికి గ్రామాల ప్రజలు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు.ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.గ్రామ ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగిస్తే అటువంటి వారి పై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అటువంటి సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘానికి ఘనస్వాగతం పలికిన టంగుటూరి శీనయ్య



**బనగానపల్లెరూరల్, మార్చి3, ప్రభాతవార్త:** మొట్టమొదటిసారిగా బనగానపల్లెకు విచ్చేసిన నంద్యాల జిల్లా ప్రథమ ఆర్యవైశ్య సంఘం సభ్యులకు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, తేదేపా నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్యతోపాటు ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవాధ్యక్షులు పి.ఎస్.నారాయణ,జిల్లా మాజీ అధ్యక్షులు దమ్మాల వెంకటసుబ్బయ్యలతోపాటు ఇతర ఆర్యవైశ్యులు ఘనంగా స్వాగతం పలికారు.ఇందులో భాగంగానే నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బవనాసి మహేష బింగుమల్ల శ్యామ్ సుందర గుప్తా,పొలిటికల్ చైర్మన్ కొత్త సుబ్బయ్య,విజయశేఖర,మామిళ్ల నాగరాజు మరియు కార్యవర్గ సభ్యులు ఆదివారం బనగానపల్లెకు విచ్చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు రాజకీయంగా నంద్యాలలో ఘనచరిత్ర ఉందని వారన్నారు.ఇందులో భాగంగానే బనగానపల్లె నియోజకవర్గంలోని సంజామలకు చెందిన దివంగత నేత కీ.శే.లు పెండేకంటి వెంకటసుబ్బయ్య నంద్యాల పార్లమెంట్‌కు ఆరు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించి ఎంపిగా పనిచేశారన్నారు.అలాగే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా,బిహార్ మరియు కర్నాటక రాష్ట్రాల గవర్నర్‌గా రాజకీయాల్లో అత్యున్నత శిఖరాలను అధిరోహించడం జరిగిందన్నారు.అదే విధంగా పెండేకంటి వెంకటసుబ్బయ్య ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు.అలాగే నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలోనే ప్రథమ స్థానం వహించారని ముఖ్యంగా విద్యకు ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు.అదే విధంగా ఆర్యవైశ్యులు ప్రతిఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని దాంతోపాటు రాజకీయంగా ఎదగాలని టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ సతీష్,బనగానపల్లెకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎం.భరతుడు,కాసుల జంగంశెట్టి,నూకల వెంకటసుబ్బయ్య,నూకల విజయ్‌కుమార్,నూకల వాసంతి,బండారు ప్రకాష్,బండారు లలిత,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రక్తదాన శిబిరం

**దేవనకొండ,మార్చి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరివేముల గ్రామంలో వన్నూరు స్వామి ఉరుసు సందర్భంగా గ్రామ సచివాలయంలో డేనియల్ రాజ్ ఫౌండేషన్ ఆర్‌ఆర్ బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్స్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ బుర్రకుంట వన్నూరప్ప ప్రతి సంవత్సరం లాగా ఈసారి కూడా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 55మందిని రక్తదాతలు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. రక్తదాన శిబిరంలో గ్రామ యువత వీరేష్,కృష్ణ,రవి,ప్రతాప్,కౌలుట్లలు పాల్గొని సహకరించి విజయవంతం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ యువకులకు జనార్ధన్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పలుకూరులో చిన్నారులకు స్వయంగా పోలియోచుక్కలు వేసిన గుండం శేషిరెడ్డి

**బనగానపల్లెరూరల్,మార్చి3,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో ఏర్పాటుచేసిన పల్స్‌పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి ఆదివారం హాజరై రిబ్బన్ కట్‌చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం గుండం శేషిరెడ్డి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ పోలియోరహిత సమాజ నిర్మాణం కొరకు ప్రతి తల్లిదండ్రులు శ్రద్ధ వహించి తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండ్ల భూపాల్‌రెడ్డి,కాతా వెంకటసుబ్బారెడ్డి,పుల్లారెడ్డి,ఎంపిహెచ్‌వో కొమ్మది సుబ్బరాయుడు,అంగన్‌వాడీ టీచర్లు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో కేంద్రాల తనిఖీ

**ఆళ్లగడ్డ, మార్చి 3, ప్రభాతవార్త:** శిరివెళ్ల పిహెచ్‌సి పరిధిలోని పల్స్‌పోలియో కేంద్రాలను ఆదివారం ఎఫ్‌డిపి ప్రోగ్రామ్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా పిహెచ్‌సి అధికారి డా.దివ్యతో ఆయన పల్స్‌పోలియో కార్యక్రమం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. వలస కూలీలు, ఇటుకల బట్టీ కార్మికులు నిరాశ్రితులు మొదలైన వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని హార్‌రీచ్ ఏరియాలో నివాసం ఉంటున్న వారిని గుర్తించి తప్పనిసరిగా ఏ ఒక్క పిల్లవానికి మిస్‌కాకుండా పోలియో చుక్కలు వేయించి నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డా.దివ్య, డా.ముఖేష్, సిహెచ్‌ఓ రాంమోహన్‌రెడ్డి, పిహెచ్‌ఎన్ సరస్వతీ, సూపర్‌వైజర్ జి రవికిశోర్, అమీనాబి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన కొన్ని గంటల్లోనే సొంత గూటికి..



**బనగానపల్లె,మార్చి3,ప్రభాతవార్త:** పట్టణంలోని కార్పెంటర్లు శనివారం టీడీపీ తీర్థం పుచ్చుకుని రోజు గడవక ముందే ఆదివారం బనగానపల్లె ఎమ్మెల్యే స్వగృహంలో కాటసాని రామిరెడ్డి ఆయన తనయుడు కాటసాని ఓబుళరెడ్డిల సమక్షంలో వైసీపీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్పెంటర్లు మాట్లాడుతూ వైసీపీలో ఉన్న తాము టీడీపీలో చేరిన తరువాత మనసాక్షి చంపుకోలేక సొంతగూటైన వైసీపీలో చేరడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాల్లో భాగంగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు,రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని ఇలాగే కొనసాగాలంటే వైసీపీ తిరిగి అధికారంలోకి రావాలన్న ఉద్దేశ్యంతో తిరిగి పార్టీలోకి వచ్చినట్లు వారు తెలిపారు.వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని,బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని గెలిపించుకుంటామని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్,వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి అత్తార్ జాహీద్ ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**కొలిమిగుండ్ల,మార్చి3,ప్రభాతవార్త:** మండలంలోని నందిపాడు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అవుకు మండలం జునుంతల గ్రామానికి చెందిన సుబ్బరాయుడుకు తీవ్ర గాయాలయ్యాయి.జునుంతల గ్రామానికి చెందిన సుబ్బరాయుడు పెద్దకర్మ వేడుకలకు నందిపాడు గ్రామానికి వెళ్లి కార్యక్రమాన్ని ముగించుకుని మోటర్ సైకిల్ పై స్వగ్రామానికి వెలుతుండగా ప్రమాదవశాత్తూ ఆగిఉన్న లారీని ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి.దీంతో స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్స్‌లో తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు 108 ఈఎంటీ భాస్కర్,పైలెట్ చిన్నయ్యలు వెల్లడించారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం..

– కోసిగిలో 97 శాతం పోలియో విజయవంతం..,



**కోసిగి, మార్చి 3, ప్రభాతవార్త :** పసిపిల్లల పాలిట మహమ్మారిగా తయారైన పోలియోను సమూలంగా నిర్మూలించి పోలియో రహిత సమాజాన్ని నెలకొల్పడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మెడికల్ అధికార్లు డాక్టర్ మనోజ్‌కుమార్, డాక్టర్ రజితలు అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం వారు పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కల మందును వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సుమారు 10,275 మంది పిల్లలను గుర్తించినట్లు, ఇందులో ప్రస్తుతం 9,719 మంది పిల్లలకు పోలియో చుక్కలను వేసినట్లు తెలిపారు. అలాగే 52 పోలియో బూతులు, 104 టీమ్‌లు, 3 రూట్లులలో పర్యావేక్షణ జరిపినట్లు తెలిపారు. సోమవారం నాటికి ఇంటింటికి తిరిగి పసిపిల్లలకు ఈ చుక్కల మందును వేసి వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆరోగ్యసిబ్బంది, పోలియో సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పోలియోరహిత సమాజాన్ని నిర్మిద్దాం - ఎంపిపి

**చాగలమర్రి,మార్చి3,ప్రభాతవార్త:** పోలియో చుక్కలువేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ,మండల అధ్యక్షులు వీరభద్రుడు,మండల ఉపాధ్యక్షులు ముల్లా మహమ్మద్ రఫి,మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్‌లు అన్నారు.ఆదివారం జాతీయ పోలియో చుక్కల కార్యక్రమం సందర్భంగా స్థానిక రిక్వెస్ట్ స్టాప్ వద్ద ఉన్న ప్రభుత్వాసుపత్రిలో వారు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి మాట్లాడుతూ మండలంలో 32 పోలింగ్ కేంద్రాలు,ఒక మొబైల్ టీమ్‌ను,ఒకటి ఆర్టీసీ బస్టాండ్ వద్ద చుక్కలు వేసేందుకు ఏర్పాటు చేశామన్నారు.మొత్తం మండలంలో 5868 మంది చిన్నారులు ఉండగా 5688 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు.ఇప్పటికి 96.93శాతం పూర్తయిందని మరో మూడు రోజులపాటు వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి మిగిలిన వారికి పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,వైద్యసిబ్బంది,అంగన్‌వాడీ,ఆశా తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో ఉన్న రోగికి పింఛన్ అందించిన వాలంటర్..

– కర్నూలు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పరమర్శించి పింఛన్ అందజేత..

**కోసిగి, మార్చి 3, ప్రభాతవార్త :** పింఛన్‌దారులు ఎక్కడున్నప్పటికి, ఏ స్థితిలో ఉన్నప్పటికి ప్రభుత్వం తమకు ఇచ్చిన గురుతర బాధ్యతను మరుక వాలంటర్ వారి చెంతకే వెళ్లి సామాజిక పింఛన్‌ను అందజేస్తున్నారు.. ఇందులో భాగంగా ఆదివారం కోసిగికి చెందిన కిందగేరి బసమ్మ అనే వృద్ధరాలు గత నాలుగు రోజులుగా ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.. ఈ వృద్ధరాలితో పాటు మరో ముగ్గురు వింతతువు పింఛన్‌దారులు కూడా అక్కడనే ఉండడంతో ఆ వార్డు వాలంటర్ బాపురం ఆంజినేయులు ఈ విషయం తెలుసుకుని మండల ఇంచార్జీ మురలీమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తానే సొంతంగా కర్నూలుకు వెళ్లి ఆసుపత్రిలో ఉన్న రోగి వృద్ధరాలు కిందగేరి బసమ్మను పరమర్శించి బెడ్‌పై ఉన్నప్పటికి వేలుముద్రను తీసుకుని పింఛన్‌ను అందజేయడం జరిగింది.. ఈమెతో పాటు అక్కడే ఉన్న మరో ముగ్గురు వింతంతు పింఛన్‌దారులకు కూడా పింఛన్ నగదు ఇవ్వడంతో వారు వాలంటర్ బాపురు ఆంజినేయులను అభినందించడంతో పాటు చేతులెత్తి మొక్కారు. ముఖ్యమంత్రి జగన్ తమ పాలిట దేవుడని, మంత్రాలయం ఎంఎల్‌ఎ బాలనాగిరెడ్డికి తాము రుణపడి ఉన్నామని వారు కృతజ్ఞతలు తెలిపారు..

## తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌ఏగా బుడ్డాను గెలిపించుకుంటాం

: నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టిన బుడ్డా అభిమానులు



**ఆత్మకూరు మార్చి3,ప్రభాతవార్త:** త్వరలో జగరబోయ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ఎంఎల్ఏ అభ్యర్థిని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏగా గెలిపించుకునే విదంగా నాయకులు, కార్యకర్తలు అభిమానులు ముందుంటామని సీనియర్ నాయకులు కంచర్ల గోవిందరెడ్డి, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, అధ్యక్షులు వేణుగోపాల్, కరివేన దినకర్‌రావు, తెలుగు యువత విభాగం సీనియర్ నాయకులు సతీష్‌బాబులు పేర్కొన్నారు. ఆదివారం పటణంలోని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున్న కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో బాలింతలకు, గర్భణి మహిళలకు ఆర్యవైశ్య నాయకులు కొప్పరపు రవిప్రసాద్ ఆధ్వర్యంలో బెడ్డు, పండ్లు పంపిణి చేశారు. అనంరతం మండల పరిధిలోని కరివేన సమీపంలో మానవత వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ములు మాట్లాడుతూ రాబోయో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యదిక మెజార్టీతో గెలిపించుకునే విదంగా రాష్ట్ర ప్రజలు ముందున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నో శాశ్వితమైన పనులు చేపట్టి ప్రజలందరికి అండగా నిలచిన కుటుంబం బుడ్డా కుటుంబమని కోనియడారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు ఇంచార్జీ పఠాన్‌ఖాన్, పెద్దన్న, దగ్గుపాటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**తుగ్గలి,మార్చి 3,ప్రభాతవార్త :** ఐదేళ్లలోపు చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం రెండు పోలియో చుక్కలు వేసి పోలియో మహమ్మారిని తరిమి కొడదామని వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ప్రతిమలు అన్నారు. ఆదివారం తుగ్గలి పిహెచ్‌సి పరిధిలోని అన్ని గ్రామాల్లో అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు ఐదేళ్లలోపు చిన్నారులకు ఎంపిటిసి రాజుతో కలిసి రెండు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ప్రవీణ్ కుమార్,ప్రతిమలు మాట్లాడుతూ నేడు సమాజంలో పెరుగుతున్న అంగవైకల్య సమస్యలను దరి చేరనీయకుండ ప్రతిఒక్క తల్లిదండ్రులు ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. అంగవైకల్యం నివారించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 4500మంది చిన్నారులకు గాను 4273మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వారు తెలిపారు. ఇంకా ఎవరైనా పల్స్‌పోలియో చుక్కలు వేయించుకోకపోతే అలాంటి వారికి నేడు,రేపు చిన్నారుల ఇంటివద్దకు వెళ్లి పల్స్‌పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ అన్నపూర్ణ,పిహెచ్‌ఎన్ సరస్వతి,సూపర్‌వైజర్లు వెంకటరామయ్య, నాగమ్మ,హెల్త్ కార్యదర్శి,ఆశాలు పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా చిన్నారులకు పోలియో చుక్కలు

–5904 మంది చిన్నారులకు పోలియో చుక్కలు

**బండిఆత్మకూరు, మార్చి 3, ప్రభాతవార్త:** మండలంలోని బండిఆత్మకూరు, నారాయణపురం పిహెచ్‌సిల కింద ఉన్న అన్ని గ్రామాల్లో పోలియోచుక్కలు వేయడం జరిగింది, మండల వ్యాప్తంగా 6102 మంది చిన్నారులకు గాను ఆదివారం 5904 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని డాక్టర్లు బావన, కిరణ్‌కుమార్‌లు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ మార్చి 4,5 తేదిల్లో నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమంలో ఆరోగ్యకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు మండలంలోని అన్ని గ్రామాల్లో పోలియోచుక్కలు వేయించుకొని 5 సంవత్సరాలలోపు చిన్నారులకు వారింటి వద్దకే వచ్చి పోలియో చుక్కలు వేస్తారని చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. జలుబు, దగ్గు వున్నా పోలియో చుక్కలు వేయించుకోవచ్చని వారు తెలిపారు. సంతజూటూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు హెల్త్ సూపర్ వైజర్ మల్లమ్మ ఎంఎల్‌హెచ్‌పి యశోధ, ఎఎన్ఎం వీరమ్మ, ఆశావర్కర్ సువర్ణ, అంగన్‌వాడీ టీచర్లు శ్యామలమ్మ, యశోద, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

## ధరఖాస్తులు ఆహ్వానం

**అవుకు, మార్చి 3, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని ఎపీ మోడల్ స్కూల్ నందు 6వ తరగతి ప్రవేశాలకు ధరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ హేమిమా తెలిపారు. ధరఖాస్తు చేసుకునే విద్యార్థులు మార్చి 3 నుంచి మార్చి 31వ తేది వరకు అన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓసి, బిసి విద్యార్థులు రూ.150లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75లు అన్‌లైన్ ఫీజు చెల్లించి అప్లయి చేసుకోవాలని ఆమె తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మోడల్ స్కూల్స్ నందు ఏప్రిల్ 21 ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈపరీక్షలో ఓసి, బిసి విద్యార్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 30 మార్కులు కనీస అర్హత మార్కులుగా పరిగణించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ హేమిమా, వైస్ ప్రిన్సిపాల్ మునీంధ్ర, పాఠశాల సిబ్బంది కోరారు.

## వైకాపా ఇంచార్జ్ సహకారంతో రోడ్డుకు గ్రావెల్

**ఆస్పరి,మార్చి 3,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తంగరడోన గ్రామానికి వెళ్లే తారురోడ్డు గుంతలు పడడంతో ఆలూరు వైసిపి ఇంచార్జ్ బేసినేని విరుపాక్షి సహకారంతో రోడ్డుకు గ్రావెల్ వేయించి మానవత్వం చాటుకున్నారు. ఆదివారం వైసిపి నాయకులు వెంకటేష్,మునిస్వామి,దస్తగిరిలు మాట్లాడుతూ ఆదోని-పత్తికొండ రోడ్డు నుండి తంగరడోన గ్రామానికి వెళ్లే తారురోడ్డు 7కి.మీలు ఉండగా 3కి.మీలు తారురోడ్డు వేశారన్నారు. మిగిలిన 4కి.మీలు బాగా గుంతలు పడడంతో గత 15రోజుల క్రితం ఆలూరు వైసిపి ఇంచార్జ్ ఆస్పరి మండల పర్యటనలో భాగంగా తంగరడోన గ్రామానికి వచ్చినప్పుడు రోడ్డు గుంతలు చూసి మానవత్వంతో గరుసు వేయించాలని ఆ గ్రామ నాయకులకు తెలియజేశారన్నారు. ఆయన సొంత డబ్బు రూ.60వేలతో 4కి.మీలు రెండ్రోజుల పాటు ఆ రోడ్డుకు గరుసు వేయించామని తెలిపారు. రోడ్డు పరిస్థితి గుర్తించి గరుసు వేయించినందుకు వైకాపా నాయకులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రంగముని, గోవిందు,వాలంటరీలు జనార్ధన్ తదితరులున్నారు.

## చిన్నారుల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు..

**పత్తికొండ,మార్చి 3,ప్రభాతవార్త :** చిన్నారుల బంగారు భవిష్యత్తుకు రెండు పల్స్‌పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని డాక్టర్ సుజాత,సర్పంచ్ కొమ్ము దీపికలు అన్నారు. ఆదివారం పత్తికొండ మండలంలో జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. పట్టణంలోని ఎస్‌సి కాలనీలో అంగన్‌వాడి సెంటర్-4లో డాక్టర్ సుజాత,సర్పంచ్ కొమ్ముదీపికలు చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు,ఆరోగ్య సిబ్బంది,ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. ఆదివారం ఎవరైనా పల్స్‌పోలియో చుక్కలు వేయించకపోతే ఆశాలు,ఆరోగ్య కార్యకర్తలు,అంగన్‌వాడీ కార్యకర్తలు నేడు,రేపు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల నిండు జీవితానికి రెండు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పుచ్చకాయల మాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 73,538మంది చిన్నారులు ఉండగా వారిలో 82శాతం చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వరలక్ష్మి,3వ సచివాలయం ఏఎన్‌ఎం చాముండేశ్వరి, ఏడబ్ల్యుడబ్ల్యు సుంకులమ్మ,ఆశావర్కర్ హుసేన్‌బీ,ఏఎన్‌ఎం శంకరమ్మ, నారాయణమ్మ తదితరులున్నారు.

## రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ కిసాన్‌సంఘ్ కృషిచేస్తుంది

– రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగాల సిద్ధారెడ్డి

**పగిడ్యాల, మార్చి 3,ప్రభాతవార్త :** రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ కిసాన్ సంఘ్ కృషిచేస్తుందనీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగాల సిద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు పల్లె సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి మహేశ్వరెడ్డి అధ్వర్యంలో ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి స్వగృహంలో అసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగాల సిద్ధారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల, నీటిపారుదల విద్యుత్ ,దాన్యం సేకరణ ప్రకృతి విపత్తుల నుండి వచ్చిన సమస్యలను ప్రభుత్వ దృష్టికితీసుకెళ్లి రైతాంగానికి మేలు చేయడానికి భారతీయ కిసాన్‌సంఘ్ జాతీయ స్థాయిలో పనిచేస్తుందన్నారు. స్థానికంగా మండల, జిల్లా కమిటీల అధ్వర్యంలో పోరాటాలు చేసి ప్రభుత్వం నుండి రైతులకు మేలు చేసేవిధంగా కృషిచేస్తుందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం నమోదు కలిగినది భారతీయ కిసాన్ సంఘ్ అన్నారు. నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, మెడికల్ కళాశాల, అసుపత్రి నిర్మించేందుకు 50ఎకరాలు కేటాయించారు. అయితే దానికి పర్యాయంగా జూపాడుబంగ్లా తంగెడంచలో ఫారంలో 400 ఎకరాలు కేటాయించారు కానీ ఇంతవరకు జివొ విడుదల చేయలేదనీ దీనికి ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణమన్నారు. వచ్చేఖరీఫ్ సీజన్‌కు పోలంలో ఉన్న చెట్టుచేమలు తొలగించి సేధ్యం చేసుకోకపోతే పరిశోధనకు కావలసిన పంటలు వేసుకోవడానికి ఇబ్బందిగా వుండటంవల్ల వివిధపంటలలకు సంబంధించిన పరిశోధనలు అగిపోయే అవకాశంవుంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే జివో విడుదలచేసి ప్రాంతీయ వ్యవసాయ కేంద్రానికి 400 ఎకరాలు కేటాయించవలసిందిగా కోరుతున్నాము, లేనిచో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున అందోళన చేపడతామనీ వంగాల సిద్దారెడ్డి హెచ్చరించారు.రాయపు శ్రీనివాసులురెడ్డి, ఉదయకిరణ్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 7038మంది చిన్నారులకు పల్స్‌పోలియో

**దేవనకొండ,మార్చి 3,ప్రభాతవార్త :** మండలంలో 7038మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి విజయభాస్కర్ తెలిపారు. ఆదివారం మండలంలోని 63బూత్‌లలో 252మంది సిబ్బందితో పల్స్‌పోలియో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 0-5సం॥లలోపు ఉన్న 7648మంది చిన్నారులకు గాను 7038మంది పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. మండలంలో 92శాతం పల్స్‌పోలియో కార్యక్రమం జరిగిందని మిగిలిన చిన్నారులకు రెండ్రోజులు ఇంటింటికి తిరిగి వంద శాతం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కళ్యాణ్, అరుణజ్యోతి,అతావుల్లా,సిహెచ్‌ఓ భాగ్యలక్ష్మి,మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా,సిబ్బంది పాల్గొన్నారు.

## అధిష్టానం ఆదేశిస్తే టిడిపి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా..

– టిడిపి సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున



**ఆస్పరి,మార్చి 3,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఆలూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని టిడిపి సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎల్లార్తి మల్లికార్జున పర్యటించారు. ముందుగా గ్రామంలో సుద్దబావి దగ్గర నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు బాణాసంచా పేలుస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని త్వరలోనే ఇంటికి సాగనంపుదామన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని ఓడిద్దామన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని రాష్ట్ర ప్రజలు ఆదరించి గెలిపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబునాయుడు ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో ఆలూరు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు. రాష్ట్రంలో తెదేపాకు ఓటు వేసి నియోజకవర్గంలో తమను గెలిపిస్తే నియోజకవర్గంలో కరువును శాశ్వతంగా పరిష్కరించి అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోసపూరిత మాటలు విని మోసపోవద్దని 2024ఎన్నికల్లో తెదేపాను గెలిపించి చంద్రబాబును సిఎంను చేసుకోవడమే మన ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ టిడిపి నాయకులు తిమ్మప్ప,రవికుమార్,కాంతు,శేఖర్, గాదిలింగప్ప,ఆస్పరి మండల టిడిపి నాయకులు వెంకటేష్,ప్రకాష్,మల్లికార్జున, మోహన్,ఈరప్ప, నాగేంద్ర,కళ్యాణ్,రాముడు,మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వన్నూరు స్వామి ఉరుసు

**దేవనకొండ,మార్చి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరివేముల గ్రామంలో కొలువుదీరన వన్నూరువలి స్వామి ఉరుసు మహోత్సవం నేడు జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు,నిర్వాహకులు తెలిపారు. నేడు ఉరుసు,5వ తేదీన జియారత్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కావున ఈ ఉరుసు ఉత్సవాలకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి మన్ననలు పొందాలని కోరారు.

## పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం

**పగిడ్యాల, మార్చి 3,ప్రభాతవార్త :** పగిడ్యాల మండంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు పగిడ్యాల ప్రాథమిక అరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోహన్ తెలిపారు. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాల శేషన్న, వైద్యాధికారి డాక్టర్ మోహన్ పాలమర్రి పల్స్‌పోలియో చుక్కలువేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ మాట్లాడుతూ 0నుండి 5సంవత్సరాలలోపు పిల్లలకు అందరు పోలియో చుక్కలు వేయించిపోలియో రహిత సమాజం ఉందేవిధంగా చూడాలనీ కోరారు. డాక్టర్ మోహన్‌తోపాటు సిహెచ్‌ఓ టి.రామగుర్రప్ప మొబైయిల్ టీం ప్రతి పల్స్‌పోలియో కేంద్రం తనిఖీ చేశారు. 3044మంది పిల్లలకు పోలియో చుక్కలు పోలియో కేంద్రంలో వేయడం జరిగిందనీ, ఇంకా మిగిలిన 60మందికి ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 98శాతం పోలియో చుక్కలు వేయగా, 2శాతం వేయవలసివుందనీ, పల్స్‌పోయిలో కార్యక్రమం విజయవంతమైనట్లు డాక్టర్ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్, సిహెచ్‌ఓ టి.రామగుర్రప్ప, పిహెచ్‌ఎన్ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ శివగౌరీ, ప్రాథమిక అరోగ్యకేంద్రం సిబ్బంది. ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, అశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమం

**నంద్యాల, 03 మార్చి, ప్రభాతవార్త:** ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలులో జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 4వ తేది సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు ఉదయం 9.30గంటలకు హాజరు కావాలని తెలిపారు. స్పందన కార్యక్రమం జిల్లా కేంద్రంతోపాటు మండల, నియోజకవర్గ, డివిజను స్థాయిలో కూడా యధాతథంగా జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# హామీలు నెరవేర్చలేని ప్రభుత్వాన్ని సాగనంపుదాం : ఎస్టీయు జిల్లా అధ్యక్షులు




**కర్నూలు విద్య, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న 11 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్ష నర్లకు సంబంధించి గత నాలుగున్నర సంవత్సరాల నుండి పెండింగ్‌లో వుంచిన పీఆర్సీ డిఏ సరెండర్ లీవులు, జడ్పిఎఫ్, ఏపిజిఎల్ఐ రుణాలు సుమారు రూ.21 వేల కోట్లు వెంటనే చెల్లించాలని ఇచ్చిన హామి మేరకు సిపిఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికె జనార్ధన్, పూర్వపు ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్నలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం సలాంఖాన్ ఎస్టీయు భవన్ నందు ప్రథమ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గోకారి అధ్యక్షతన ఏరా ్పటు చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా అధికారంలోకి రాకముందు అధికారంలోకి వచ్చిన వెంటనే వారంలోపే సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేస్తామని హామి ఇచ్చి మేనిఫెస్టోలో చేర్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత ్సరాలు అవుతున్నా సిపిఎస్‌ను రద్దుచేయకపోగా దాని స్థానంలో దుర్మార్గమైన జిపిఎస్‌ను తీసుకురావడం పట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే రాబోయే ఎన్నికల్లో ఈప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు సి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి బి నాగరాజు, ఆర్థిక కమిటీ సభ్యులు సుంకన్న, రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు షన్ముర్తి, సి రమేష్, మహమ్మద్ షఫి, వీరచంద్రబాయదవ్, దేవదాసు, నారాయణ, కె సత్యనారాయణ, శ్రీదర్, గోవింద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జొన్నరైతులకు ఇబ్బందులు పెట్టొద్దు

**-అన్‌లోడింగ్ చేసి ఆదుకోండి -రోడ్లపై వందల లారీలు**
**-జాయింట్ కలెక్టరు, మేనేజరు దృష్టికి**



**నంద్యాల, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** నియోజకవర్గంలోని జొన్నరైతుల సమస్యలు పరిష్కరించాలని సెంట్రల్ వేర్ హౌస్ మేనేజరు, జాయింట్ కలెక్టరుకు రైతుల సమస్యలు వారి దృష్టికి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తీసుకువచ్చారు. రైల్వేస్టేషన్ సమీపంలో వున్న సెంట్రల్ వేర్‌హౌస్ మేనేజరు జాయింట్ కలెక్టరుతో ఆయన మాట్లాడారు. ఈసందర ్భంగా భూమా మాట్లాడుతూ ప్రభుత్వం జొన్న రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు తాము పండించిన జొన్నలు సెంట్రల్ వేర్ హౌసింగ్‌కు తీసుకువచ్చారు. కొన్ని చిన్న సమస్యల వల్ల రైతులు తెచ్చిన జొన్నలను అన్‌లోడింగ్‌లో అలస్యంకావడంతో వందల లారీలు రోడ్డుపై ఉన్నాయన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను భూమా కోరారు.

# చిన్నపిల్లల భవిష్యత్‌కు రెండు చుక్కలు

**: ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా**
**: ఫల్స్ పోలీయో కార్యక్రమాని ప్రారంభం**



**ఆత్మకూరు మార్చి3,ప్రభాతవార్త:** చిన్న పిల్లలకు భవిష్యత్‌కు రెండు చుక్కలు వేస్తే జీవితానికే మార్పూ వస్తుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా తెలిపారు. ఆదివారం పట్టణంలోని 13వ వార్డులో రహ్మత్‌నగర్ ఉర్దుస్కూలులో పల్స్ పోలీయో కార్యక్ర మాని ప్రారంభించారు. ముందుగా చిన్న పిల్లలకు రెండు చుక్కలు వేసి కార్యక్రమాని ముందుకు కొనసాగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్స రాలలోపు పిల్లలకు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగ్గా ఫల్స్ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఫల్స్ పోలియో చుక్కలు వేయడం వలన ఆనారోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. పట్టణంలో మొత్తం సచివాలయాలో అర్బన్ హెల్త్ ఆరోగ్యశాక ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాని నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశాకార్యకర్త శాంతి, ఆరోగ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడల పల్స్‌పోలియో

**హొళగుంద,మార్చి 3,ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడల పల్స్‌పోలియో కార్యక్రమం జరిగిందని పిహెచ్‌సి డాక్టర్ బిందు మాధవి,డాక్టర్ న్యూటన్,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు,బస్టాండ్,అన్ని పాఠశాలలు,అంగన్‌వాడీ సెంటర్లలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించినట్లు తెలిపారు. 0-5సం॥లలోపు పిల్లలందరికి తల్లిదండ్రులు తప్పనిసరిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలన్నారు. అలాగే మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వైసిపి యువనేత ఎస్‌కె గిరి ఆధ్వర్యంలో శ్రీ షేక్షావలి,షాషావలి దర్గా గ్రామ రక్షకట్ట దగ్గర పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. నిండు జీవితానికి రెండు పల్స్‌పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు,ఆశావర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భవితకు పోలియో చుక్కలు తప్పనిసరి

**- ఎంపిపి బాపురం శ్రీవిద్య**



**పెద్దకడుబూరు,మార్చి 3,ప్రభాతవార్త :** పిల్లల భవితకు రెండు పల్స్‌పోలియో చుక్కలు తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలని ఎంపిపి బాపురం శ్రీవిద్య కోరారు. ఆదివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక ప్రాథమిక పాఠశాల నందు ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దకడుబూరు మండలంలో వివిధ గ్రామాల్లో ఐదేళ్లలోపు ఉన్న పిల్లలందరికి పల్స్‌పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఈ విషయంలో పిల్లల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. అన్ని గ్రామాల్లో ఆయా పాఠశాలల నందు ఆదివారం వైద్య సిబ్బంది,ఆశావర్కర్లు,ఏఎన్‌ఎంలు,అంగన్‌వాడీ వర్కర్లు ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు చేసి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని ఎవరైనా వేయించకపోతే రేపటి నుండి ఇళ్ల వద్దకే ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు వస్తారని చుక్కలు వేయించని పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ పల్స్‌పోలియో కార్యక్రమం మండలంలో వందశాతం అమలు కావాలని వైద్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు,జ్యోతి,కిరణ్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు,వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

**ఆదోని రూరల్,మార్చి 3,ప్రభాతవార్త :** 0-5సం॥ల పిల్లల నిండు జీవితానికి తల్లిదండ్రులు రెండు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని పెద్దహరివాణం,పెద్దతుంబళం పిహెచ్‌సి సెంటర్ల వైద్యులు ఇమ్రాన్,నిలోఫర్‌లు అన్నారు. డిప్యూటీ డిఎంహెచ్‌ఓ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని పెద్దహరివాణం,పెద్దతుంబళంతో పాటు ఆయా గ్రామాల్లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులందరికి పల్స్‌పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఆదివారం వేయించకపోతే నేడు,రేపు రెండ్రోజులు ఏఎన్‌ఎన్,ఆశా,అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికి తిరిగి పల్స్‌పోలియో చుక్కలు వేస్తారని అప్పుడు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు తెలిపారు. అలాగే మండగిరిలో వెల్లాల మధుసూదనశర్మ చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే 35వ వార్డు అమరావతి నగర్‌లో పంజారపోల్ కాలనీలో పల్స్‌పోలియో కేంద్రాన్ని వైసిపి జిల్లా కార్యదర్శి మధుసూదనశర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని కావున తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కురువ రవికుమార్,అగ్గిరాముడు, అబ్రహం, అంగన్‌వాడీ కార్యకర్త శాంతి,వార్డు వాలంటరీలు తబిత,రాజేశ్వరి తదితరులున్నారు.

# దేవరగట్టు మాలమల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**హొళగుంద,మార్చి 3,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు గిరిస్వామి, మనోహర్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి విశేష పూజలు చేశారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

# మీ పిల్లలకు అందరిలాగా ఉండాలా అయితే పోలియో చుక్కలు వేయించండి

**నంద్యాల, హస్పటల్,మార్చి 3,ప్రభాతవార్త :** మన పిల్లలు అందరి లాగా ఉండాలా అయితే ఒక్క క్షణము ఆగి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టరు శ్రీనివాసులు కోరారు. దేశ వ్యాప్తంగా కోట్లు ఖర్చు చేసి కేంద్ర ప్రభుత్వం మన పిల్లల భవిషత్తు కోసవ పల్సు పోలియమో చుక్కలు వేయిస్తున్నదని చెపా ్పరు. మన బిజి జీవితాలు రోజు ఉన్నవే అయితే మనము కష్టపడుతున్నది మబన పిల్లల జీవితాలు బంగారు భవిషత్తు బాగుపం డాలని అలాంటి మన పిల్లల కోసం ఒక్క క్షణం మన పనులను పక్కన పెట్టి రెండు పోలిమో చుక్కలు వేయించాలని చెప్పారు. మీరు వేయించే రెండు చుక్కలు వారి జీవి తాంతము ఎలాంటి అంగవైకల్యము రాకుండా కాపాడుతుందని చెప్పారు. మీరు చేయా ల్సిందలా ఒక్కటే మీ బిజీ లైఫ్‌కు కాస్త అపి వారికి రెండు చుక్కలు వేయించాలని కోరారు.

# ప్రభుత్వం అస్థి ప్రజల అస్థి

**- 50 కోట్ల విలువైన భూమి కబ్జా : అబిరుచి మధు**
**- మున్సుపల్ అస్థి కాపాడటానికి న్యాయం స్థానమును అశ్రయిసా ్త?**



**నంద్యాల,మార్చి 3,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో వైసిపి పాలనలో నిద్రలేస్తే చాలు ఎపుడు ఏ అశుభవార్త వినాల్సి వస్తుందో ఎక్కడ హత్య, మానబంగాలు భూకబ్జాలు జరిగాయోఅనే రీతిలో ఈ ప్రభుత్వం పాలన సాగుతున్నదని ప్రజలు నిత్యము భయం గుపెట్లో బ్రతుకు తున్నారని ఇక్కడ 50కోట్ల విలువైన భూమి కబ్జా అయిన కూడా పోలీసు కేసు కూడా నమోదు కాక పోవడము విచారకరమని నంద్యాల బిజెపి అసెంబ్లీ అభ్యర్థి అబిరుచి మధు అన్నారు. అదివారము నంద్యాల పట్టణంలోని స్టేట్ బ్యాంకు కాలనీ ప్రాంతాలో 2313 సర్వే నెంబరు ఉన్న 2.40 ఎకరా భూమి కబ్జా కు గురి అచిన ప్రాంతాని బిజెపి అసెంబ్లీ అభ్యర్థిఅబిరుచి మదు సందర్శించారు. ఈసందర్బముగా అయన అక్కడే విలేకర్లతో మాట్లాడుతూ ఈ భూమి ప్రజల అస్తి అ అస్తిని కాపాడుకోవమదు పౌరులుగా మనము అందరు ముందుండాలి. అలాంటి రూ 50కోట్ల విలువైన భూమి కబ్జా అయిన కూడా మున్సుపాల్టి ఎందకు ఇంత అలసత్వం వహిస్తున్నదని ప్రశ్నించారు.కోట్ల విలువైన ఈభూమిని కొందరు దొంగ పట్టాలు సృష్టించుకుని అన్యాక్రాంతము అక్రమంగా అనుభవిస్తున్నారని చెప్పారు.ఈవిషయాలు పత్రికల్లో పతాక శీర్శికల్లో ప్రచురించేంత వరకు మున్సుపాల్టికి తెలిక పోవడము చాలా బాదాకరమన్నారు.ఇటీవల రెండు నెలల క్రితము అదికార పార్టిచెందిన మాజీ కౌల్సిలరు దేశం సులోచన ఈవిషంపై గలుకు విప్పి నిజాలు బయటపెట్టాని కోరారు. అలాగే మున్సుపాల్టిఓల జరుగుతున్న రహస్యాలను అలాగే గోప్యంగా చేయిస్తు న్న పనులపై శ్వేత పత్రము విడుదుల చేయాలని కోరారు.మున్సుపాల్టికి చైర్మన్‌కు తెలియ కుండా ఇది ఎలా కబ్జా అయిందన దానికి సంబందించి శ్వేత పత్రము విడుదుల చేయాలని పట్టు పట్టారని చెప్పారు. అయితే ఇటీవల పిబ్రవరి 29న జరిగిన కౌల్సిల్‌లో వాటిని కాపాడుతామని హామీ ఇచ్చారు హామీ ఇచ్చి నాల్గు రోజులు గడిచిన ఎందుకు స్పందనలేదన్నారు.దానిపై ఇప్పటికి పోలీసు స్టేషన్‌లో కేసు ఎందకు నమోదు కాలేదని ప్రశ్నించారు.ముఖ్యంగా దానిని దొంగ పట్టాలతో అనుభవిస్తున్న కబ్జాదారులతో కమీషనరు, చైర్మన్‌తో పాటు అమె వెనుక ఉన్న వారు కుమ్మక్కు అయ్యారా అంటు అరోపించారు. ఈ కబ్జా. విషయాలను కమీషనరుకు పోర్ చేసి అడిగానని చెప్పారు.బిజెపి అదిష్టానము అదేశాల మేరకు ఈ అస్తిని కాపాడుకోవడానికి ఉన్నత న్యాయస్థానమును అశ్రయిస్తామన్నారు. ప్రభుత్వం అస్తులను కాపాడుకోవడానికి దర్పాలకైన సిద్ధమన్నారు. అలాగే మున్సుపాల్టి కార్యాలయంను ముట్టడించడానికి తాను రడీ అయ్యామన్నారు.మున్సుపల్ స్థలము 2313/1సి పూర్తి విస్తీర్ణము 9.42ఎకరాలు వుందన్నారు. వివాద స్థలము 3.41 ఎకరాలు ఇరువురి మద్య 1960లో కోర్టు లో వివాదము నడుస్తుందన్నారు. ఇప్పటికి భూసేకరణ పరిహారము అమౌంట కోర్డులో డిపాజిట్ చేశారన్నారు. నాటి నుండి నేటి వరకు అ స్థలము మున్సుపాల్టి అదీనములో వుందని చెప్పారు. 2022సంవత్సరము మార్చి 14న జిపిఎ రఫివుల్లాఖాన్ (రాయలసీమచాంద్0 వైసిపి నాయకుడు పేరుమీద పెడింగు రిజిష్ట అయిందన్నారు. అదే ఏడాది కోర్టు ఉత్తర్వులతో జూన్ 30న పెండింగు రిజష్టరు నంద్యాల సబ్ రిజిష్టారు కార్యాలయం లో డాక్యుమెంటు నెంబరు ఇచ్చారు చెప్పారు. నంద్యాల తహశీలుదారు కార్యాలయంలో పాస్‌బుక్కు లకు దరఖాస్తులు చేసుకోవడముంతో ప్రభుత్వభూమి కావడముతో అప్పటి తహశీలుదారు రిజెక్టు చేశారు తహశీలుదారు పాస్‌బుక్కులు ఇవ్వడము లేదని కోర్టులో కేసులు వేసినా కోర్టు కేసుల కోట్టివేసింది.రెండెళ్ల నుంచి నంద్యాల జిల్లా కేంద్రములో మున్సుపాల్టి భూమి సమస్యయ జరుగుతునా ్న మున్సుపాల్టి అదికారులకు తెలియక పోవడము చాలా అనుమానాలు ఉన్నాయని అరోపించారు.గత ఏడాది 2023 డిశంబరు 20వ తేదిన జిల్లాలోని బేతంచెర్ల సబ్ రిజిష్టారు కార్యాలయంలో జిపిఎ పొందిన రఫివుల్లాఖాన్ నుంచి 8 మంది పేర్లతో మొత్తం 44డాక్యుమెంట్లు రిజష్టరు అయ్యాయని అయన చెప్పారు. ఇంత జరుగుతున్నా అదికారుకులకు ఎందుకు స్పందియడము లేదన్నారు. ఇటీవల పత్రికల్లో పూర్తి అదారాలు అడంగల్‌తో చూపించిన అదికారులకు చీమకుట్టినట్లు కూడా లేదా అంటు ప్రశ్నించారు.ఈ విషయాలపై రెండవ పట్టణ పోలీసు స్టేషనల్లో పిర్యాదు చేసిన కేసు ఇంత వరకు ముందుకు సాగక పోవడానికి కారణము ఏమిటని ప్రశ్నించారు. ఈ కథను అదికార పార్టి అదినాయుడు వెనుక ఉండి నడిపిస్తున్నాడని అరోపించారు.దీని వెనుక ఉండి నడినిస్తున్న అదినాయుడు ఎవరనేది తెలియాలని డిమాండు చేశారు.

# సమస్య వస్తే పోన్ చేయండి అర్ధరాత్రి అయిన అక్కడికి వచ్చి పరిస్కరిస్తాం

**: వేసవి నీటి సమస్యను అదికమిస్తాం**

**కోవెలకుంట్ల,మార్చి 3,ప్రభాతవార్త :** వేసవి అరంభము అయినందున పట్టనంలో ఎక్కడ నీటి సమస్య తెలెత్తిన పోన్ చేస్తే చాలు అర్ధరాత్రి అయిన అక్కడకు చేరుకుని సమస్యకు పరిస్కారము చూపిస్తామని పట్టణ ఉపసర్పంచ జిఅర్ సూర్యనారాయణరెడ్డి చెప్పారు.అదివారము తెల్లవారు జామునే స్వామి నగరు, శ్రీరా ం నగరు కాలనీలను అయన సందర్శించారు అక్కడ కాలనీ వాసులతో మాట్లాడుతూ నీటి సమస్య ఉందని పోన్ చేస్తే అక్కడకు వెంటనే సమస్య లేకుండా అదిక మిస్తామని మేజరు చెప్పారు. అనంతకు మునుపు అ రెండు వీదిలో 1వ తేది రాత్రి నీటి సమస్య ఉందని కాలనీవాసులు పిర్యాదుచేయగా అ రోజు రాత్రే అక్కడకు చేరుకుని సమస్యను చెక్ చేశారు అనంతరము2వ తేదిన మద య్హాన్నములోపే సమస్యకు పరిసా ్కరము చూపించారు.అనంతరము 3వ తేది అదివారము ఉదయమ 6గంటలకు రెండు కాలనీలను అయన సందర్శించి అక్కడకు నీటి సరపరా అవుతున్న తీరును చెక్ చేశారు ఈసందర్బముగా కాలనీవాసులతో జిఅర్ సూర్యనారాయనరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఏ వీదిలోనైనా సీటి సమస్య ఉందని పోన్ కాల్ చేస్తే సరి అక్కడికి అర్ధరాత్రి అయిన సరే చేరుకుని సమస్యకు గల కారణాలను తెలుసుకుని అక్కడిక్కడే సమస్యను తీర్చడానికి తాతో పాటు తన సిబ్బంది కూడా సిద్దంగా ఉన్నారని చెప్పారు.

# రెండు చుక్కలు.. నిండు జీవితాన్ని కాపాడుతాయి

**కోవెలకుంట్ల,మార్చి 3,ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల ఖర్చు చేసి మన పిల్లల భవిషత్తు కోసంవేయిస్తున్న పోలియో రెండు చుక్కలు వేస్తే చాలు మన పిల్లల నిండు జీవితాలకు అంగవైకల్యము రాకుండా కాపాడుతాయని మేజరు గ్రామ ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా అదివారము ఉదయము నుండి పల్సు పోలియో కార్యక్రమంను చేపట్టారు.అందులో బాగంగా పట్టణంలోని గ్రామ పంచాయితీలో ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు అలాగే వల్లంపాడులో సర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి సొదరదిన్నెలో మదుసూదనరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పలియో చుక్కలు వేశారు ఈసందర్బముగా వారు మాటా ్లడు ఒక్క క్షణ్మఉ మన పనులు మానుకుని మన పిల్లలకు పోలియో చుక్కలు వేయిస్తే వారి నిండు జీవితాల్లో అంగవైకల్యము రాకుండా కాపాడిన వారవుతామని చెప్పారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

**పెద్దకడుబూరు,మార్చి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలో చిన్నతుంబళం గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,మండల నాయకులు పురుషోత్తంరెడ్డి,రామ్మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డిల సహకారంతో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని చిన్నతుంబళం వైసిపి నాయకులు ఇసాక్,తెలుగు వీరేష్,బోయ కడుబూరి లక్ష్మన్నలు అన్నారు. ఆదివారం గ్రామంలోని 1,2వ వార్డులలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తాగునీటి బోరును వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,మండల నాయకులకు గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని భవిష్యత్తులో కూడా తమ గ్రామ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్ కోసం.. 2 పోలియోచుక్కలు

**కొత్తపల్లి,మార్చి3,ప్రభాతవార్త :** ఐదోళ్లలోపు చిన్నారులకు పోలియో రాకుండ చిన్నారుల భవిష్యత్తుకోసం 2 పోలియో చుక్కలు తప్పక వేయించాలని కొత్తపల్లి ఎంపీడీవో జవహర్ బాబు పిలుపునిచ్చారు.ఆయన మండలంలోని గువ్వలకుంట్ల,వీరాపురం గ్రామాలలో జరుగుతున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాల చిన్నారులకు పోలియోచుక్కలు వేపించి పోలియో రహిత సమాజాన్ని స్థాపించాలన్నారు.చిన్నారుల నిండుజీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో ఐదోళ్లలోపు చిన్నారులందరికి తల్లిదండ్రులు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలన్నారు. పల్స్‌పోలియో చుక్కల ప్రయోజనాలను పిల్లల తల్లిదండ్రులు తెలుసుకోవాలన్నారు.అదేవిధంగా మండలంలోని కొత్తపల్లి గూడెంలో వైద్య అధికారి దీపానాగవేణి, దుద్యాల గ్రామంలో వైకాపా మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి,ఎదురుపాడు గ్రామంలో సర్పంచ్ షెక్ నాజియా,ఎర్రమఠం గ్రామంలో సర్పంచి బాలఎల్లయ్య పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అయా గ్రామాల ఏఎన్‌ఎం లు,ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

# ఎంఎల్‌ఏ సొంత నిధులతో తాగునీరు సరఫరా

**కల్లుదేవకుంట(మంత్రాలయం),మార్చి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట,చిలకలడోణ గ్రామాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొనడంతో ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి రెండు గ్రామాల ప్రజలకు ఉచితంగా తాగునీటిని సరఫరా చేస్తున్నారు.ఆదివారం ప్రత్యేక తాగునీటి ట్యాంకర్‌ను ఏర్పాటుచేసి ప్రజలకు నీటిని అందిస్తున్నారు.తీవ్ర వరా ్షభావ పరిస్థితులు నెలకొనడం,తుంగభద్ర నదిలో నీరు పూర్తిగా లేకపోవడంతో ప్రత్యామ్నాయ చర్యగా ట్యాంకర్‌తో తాగునీటిని సరఫరా చేస్తున్నారు.తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల వారు 9963536344 నంబర్‌కు డయల్ చేయాలన్నారు.ఈ నీటిని ప్రతిరోజు సరఫరా చేస్తామని ఎంఎల్‌ఏ పేర్కొన్నారు.ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలన్నారు.కావున ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# శ్రీశైలంకు తరలివెళ్లిన శివస్వాములు

**- పూజల్లో పాల్గొన్న సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి**

**పెద్దకడుబూరు,మార్చి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామంలో శివదీక్షలో ఉన్న శివస్వాములు ఆదివారం ఉదయం శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శ్రీశైలంకు తరలివెళ్లారు. ఈ పూజల్లో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి పాల్గొని శివస్వాములు గ్రామ పొలిమేర దాటేంతవరకు గ్రామ పెద్దలతో కలిసి వెళ్లారు. మహిళలు కళశాలతో శివస్వాములను సాగనంపారు. శివస్వాముల ఆశీస్సులు గ్రామంపై చల్లగా ఉండాలని దైవ దర్శనానికి క్షేమంగా వెళ్లి సొంత గ్రామానికి లాభంగా రావాలని సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి,గ్రామ పెద్దలు కోరారు.

# తాగునీటి బోరును ప్రారంభించిన సర్పంచ్

**మాధవరం(మంత్రాలయం),మార్చి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఏర్పాటు చేసిన నూతన తాగునీటి బోరును సర్పంచ్ కలసం ఇందిరమ్మ,మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు.ఈ సంవత ్సరంలో వరా ్షలు సక్రమంగా రాకపోవడంతో పక్కనే ప్రవహిస్తున్న తుంగభద్ర నది నీరులేక పూర్తిగా ఎండిపోయింది.ఇందులో భాగంగా గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎస్‌సి కాలనీలో నూతన తాగునీటి బోరును ఏర్పాటు చేశారు.నూతన విద్యుత్ మోటర్,పైప్‌లైన్ వేసి తాగునీటిని సరఫరా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఎవరుకూడా అధైర్య పడాలి ్సన అవసరం లేదన్నారు.గ్రామ ప్రజలు,కాలనీ వాసులు తాగునీటిని వృధాచేయకుండా పొదుపుగా వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులుల ప్రసాద్,యాకోబు, స్వామిదాసు, ఆరోని,రవి,తోలు ఆనందు,బజారప్ప,నర ్సప్ప,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేస్తున్న చైర్మన్

**: పల్స్ పోలియో 91.48 శాతం విజయవంతం**

**నందికొట్కూరు,మార్చి 3,ప్రభాతవార్త:** పోలియో మహామ్మారిని పారద్రోలేందుకు చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఆదివారం పట్టణంలోని సాయిబాబపేటలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి చిన్నారికి పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.చిన్నారుల జీవితాలు చిన్నాభిన్నం కాకుండా ఉండడానికి రెండు చుక్కలు చాలు అనే నినాదంతో సిబ్బంది ముందుకు వెళ్ళాలని, 0.5 సంవత్సరాల ప్లిలందరికి తల్లిదండ్రులు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. 0.5 మొత్తం చిన్నారులు 5718 కుగాను 5231 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని దీంతో 91.48 శాతం విజయవంతమైందని వైద్యాధికారి డా.శైనిప్రియాంక తెలిపారు. 4నుండి5వ తేదీలలో ఇంటింటికి తిరిగి చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేసి 100శాతం పూర్తి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లాలుప్రసాద్, వైకాపా నాయకులు పి.రమేష్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన యం.పి.డి.ఓ.

**వెలుగోడు,మార్చి 3,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పట్టణ మక్కా మసీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మండల అభివృద్ధి అధికారి సయ్యద్ ఉమర్,మౌలానా మహబూబ్ రెహ్మాన్‌లు ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో మక్కా మసీద్ ముత్తవల్లి కె.శంషుద్దీన్ మాట్లాడుతు మినరల్ వాటర్ ప్లాంట్‌లో మసీద్‌కు ప్రార్థనలకు వచ్చేవారు, రహదారిపై వెళ్ళే పర్యాటకులు ఉచితంగా నీటిని వాడుకోవచ్చునని ఈ సదుపాయం 24 గంటల పాటు నిరంతరంగా అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. నీరు అవసరమైన వారు ఫోన్ పే క్యూఆర్‌కోడ్ ను కూడ ఏర్పాటు తగిన డబ్బు చెల్లించి తీసుక్కె వచ్చునని ఆయన తెలిపారు. స్తానికులు పాల్గొన్నారు.

# సింహగర్జన సభకు తరళివెళ్ళిన ఎస్‌సిసెల్ నాయకులు

**మంత్రాలయం,మార్చి 3,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కర్నూలు పట్టణంలో జరుగుతున్న దళిత సింహగర్జన సభకు మంత్రాలయం మండలం ఎస్‌సెల్ నాయకులు ఆదివారం తరళివెళ్ళారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌సిసెల్ నాయకులు ఆరు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వె ళ్ళారు.ఎస్‌సిసెల్ నాయకులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసి శ్రీనివాస్‌రెడ్డి పంపడం జరిగింది.ఈ సందర్బంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంహయాంలోనే దళితులకు న్యాయం జరుగుతుందన్నారు.ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు,కార్పొరేషన్‌తో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు టిడిపి ప్రభుత్వం కల్పించిందన్నారు.కావున రాబోనే సార్వత్రిక ఎన్నికల్లో దళితులు తప్పకుండా టిడిపి పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్‌సి నాయకులు యోబు,సల్మాన్‌రాజు, సుజ్ఞానం,దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణ పనులను పరిశీలన

**కోడుమూరు,మార్చి 3, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో నిర్మాణం అవుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాలను ఆదివారం కర్నూలు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం , గీతా మందిర్ ఆలయ దర్మకర్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి పరిశీలకులకు ఆలయ నిర్మాణాల గురించి, భవిష్యత్ కార్యాచరణల గురించి వివరించారు. వీరి వెంట స్థానిక ఆలయ నిర్మణ కమిటి సభ్యులు పెనుమాడ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నరసమ్మ మృతదేహానికి ప్రదీప్‌రెడ్డి నివాళులు

**మంత్రాలయం,మార్చి 3,ప్రభాతవార్త:** మంత్రాలయంలోని రామచంద్రనగర్‌కు చెందిన వైసిపి నాయకుడు చాకలి రాము తల్లి నరసమ్మ ఆదివారం మృతిచెందారు.సమాచారం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి,మండల అధ్యక్షులు భీంరెడ్డి ఎంఎల్‌ఏ ఆదేశాల మేరకు నరసమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పి వారిని ఓదార్చారు.వీరివెంట వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున,వైస్ ఎంపిపి రాఘవేంద్ర,ఉప సర్పంచ్ పరమేష్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైసీపీలో చేరిక

**బనగానపల్లె,మార్చి3,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన నగల వ్యాపారి గట్టు నాగరాజు కుమారుడు గట్టు రమేష్ కుమార్ ఆదివారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు.గట్టు రమేష్ మరియు ఆయన మిత్రబృందానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు ఆయన తనయుడు కాటసాని ఓబుళరెడ్డిలు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి సముచిస్థానం కల్పిస్తామని తెలిపారు.2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని కోరారు.గట్టు రమేష్ కుమార్‌తోపాటు భాస్కర్ రాజు,మన్యం, హరి,శివకృష్ణ, నాగరాజు,రాహుల్, పక్కీరయ్య,రషీద్, బాషా,ఉదయ్, యూసుఫ్‌బాషా తదితరులు వైసీపీలో చేరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ మైనార్టీసెల్ కార ్యదర్శి అత్తార్ జాహీద్ ఉసేన్,అత్తార్ అఖిల్ ఉసేన్,కోనేటి దుర్గా,ఇంతియాజ్,ఆస్థానం కమర్ అబ్బాస్,పక్కీరా తదితరులు పాల్గొన్నారు.

# గోనెగండ్లలో 94 శాతం పల్స్‌పోలీయో



**గోనెగండ్ల మార్చి 3 ప్రభాతవార్త :** భారత్‌ను పోలీయో రహిత దేశంగా తీర్చిదించాల్సిన బాధ్యత అందరిపై ఉందని గోనెగండ్ల వైద్యురాలు రంగ రంవళి అన్నారు.మండలంలోని 28 గ్రామాల్లో పోలీయో చుక్కలు వేసేందుకు గాను 47 కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్థానిక పంచాయితీ కార్యాలయాలు,పాఠశాలలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 8590 మంది పిల్లలు గాను 8055 మంది పిల్లలకు పోలీయో చుక్కలు వేసిన్నట్లు ఆమె తెలిపారు.అందులో మొదటి రోజు 94 శాతం మంది పిల్లలకు చుక్కలు వేసినట్లు ఆమె తెలిపారు. మరో రెండు రోజులు పాటు ఈ పోలీయో చుక్కలను వేస్తున్నట్లు తెలిపారు.0-5 ఏళ్లలోపు ఉన్న పిల్లలకు అందరికి పోలీయో చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,ఆరోగ్యసిబ్బంది,ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

# వైభవంగా ఉసేన్‌వలి తాత ఉరుసు

**ఆస్పరి,మార్చి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ నేముటూరు ఉసేన్‌వలి తాత ఉరుసు ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకుని ఉసేన్‌వలి తాత సమాధికి స్నానాభిషేకం నిర్వహించి సమాధిని పుష్పాలతో అలంకరించి ప్రత్యే ్యక ప్రార్థనలు చేశారు. సాయంత్రం ప్రతి ఇంటి నుండి దర్గాకు మేళతాళాలతో తీపి పిండి పదార్థాలు, ప్రసాదాలను తీసుకెళ్లి ప్రత్యేక ప్రార్థనలతో నమాజు చేయించారు. పలువురు రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రతినిధులు దర్గాలో సమాధిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామపెద్దలు,ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి సర్పంచ్ లక్ష్మి,కౌలుట్ల దంపతుల ఆధ్వర్యంలో పంచమాంకములు డ్రామా నిర్వహించారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా స్వామి వారి దర్గాను రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ సిఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో వైస్ ఎంపిపి చంద్రకళ,గ్రామపెద్దలు మురళీధర్‌రెడ్డి,కౌలుట్లయ్య, రాజన్నగౌడ్‌లు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు విషయంలో అధికారులు ఉదారంగా వ్యవహరించండి

**- మార్కెట్ యార్డు ఛైర్మన్ మహేశ్వరరెడ్డి విజ్ఞప్తి**

**నంద్యాల టెక్కె, 03 మార్చి, ప్రభాతవార్త:** సెంట్రల్ వేర్‌హౌస్ అధికారులు జొన్నల కొనుగోలు విషయంలో రైతుల పట్ల కఠినంగా వ్యవహరించకుండా ఉదారంగా వ్యవహరించాలని నంద్యాల మార్కెట్‌యార్డు ఛైర్మన్ మహేశ్వరరెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నంద్యాల రైల్వేస్టేషన్ సమీపంలోని సెంట్రల్ వేర్‌హౌస్ వద్దకు చేరుకుని అధికారులు, రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ జొన్నల కొనుగోలు విషయంలో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని వేర్‌హౌస్ అధికారులు వెనక్కు పంపడం సరికాదన్నారు. ఈవిషయంపై ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి జాయింట్ కలెక్టర్‌ను కలిసి విన్నవించారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తమని ఎక్కడా సంచుల కొరత లేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో ప్రతి రైతు పంటను కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మహేశ్వరరెడ్డి హామీ ఇచ్చారు.

# అర్హులైన పేదలకు సర్వహక్కులు

## - చంద్రబాబువి స్కీమ్‌లు కాదు స్కామ్‌లు



**నంద్యాల క్రైం, మార్చి 3, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని నంద్యాల, గోస్పాడు మండలాల్లో 1489 మంది అర్హులైన పేదలకు సర్వహక్కులు కల్పిస్తు రిజిస్ట్రేషన్ చేసిన ఇంటి పట్టాలను నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి పంపిణీ చేశారు. నంద్యాల టౌన్‌హాల్ నందు ఆదివారం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 1489 మంది అర్హులైన పేదలకు రిజిస్ట్రేషన్ ఇళ్ళపట్టాలు పంపిణీ చేయడం సంతోషంగాను గర్వంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు ఇళ్ళపట్టాలు మాత్రమే ఇచ్చారు. వాటి అవసరాలకు అమ్ముకునే అవసరాలు లేకుండా పోయిందన్నారు. ఏవరైనా స్థలాలు అమ్ముకోవడం, కొనుగోలుచే యాలంటే ముందుకు వచ్చేవారు కాదన్నారు. నేడు భవిష్యత్తు ముందు చూపు ప్రణాళిక దృష్టిలో వుంచుకొని పేదలకు ఇచ్చే ఇళ్ళపట్టాలు రిజిస్ట్రేషన్ చేసి పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈద్వారా సర్వహక్కులు కలిగి ఉంటార న్నారు. 9,818 మందికి ఇళ్ళపట్టాలు పంపిణిచేశామన్నారు. చాపిరేవుల, చాబోలు, కొత్తపల్లి, బిల్లలాపురం గ్రామాల్లో పేదలకు పంపిణికి సిద్ధం చేసిన ఇళ్ళస్థలాలపై ప్రతిపక్ష టిడిపి నాయకులు దుర్మార్గమైన ఆలోచనతో కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారన్నారు. పేదలకు మంచి చేస్తుంటే టిడిపి నాయకులకు ఎందుకు కడుపుమంటో ప్రజలు గ్రహించాలన్నారు. ఇళ్ళపట్టాలు పంపిణిచేస్తే మీ అందరి గుండెల్లో జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీగా పోచా ప్రజల దృష్టిలో నిలిచిపోతారని తమకు మంచిపేరు వస్తుందన్న దుర్మార్గపు దృష్ట అలోచనలు కలిగిన చంద్రబాబు అండ్ కో చేస్తున్నర నీచపు క్రియలు అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన పథకాలు నేరుగా ప్రజల వద్దకు చేరుకుంటు న్నాయన్నారు. 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకం ఏదైనా ప్రజలకు గుర్తిండిపోయిందా అని చెప్పాలన్నారు. చంద్రబాబు స్కీమ్‌లు ఇవ్వలేదని స్కామ్‌లు చేశారని విమర్శించారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిని, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని మీ అందరి చల్లని దీవెనలతో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, వైసీపీ నాయకులు ప్రహ్లాదరెడ్డి, ఎపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, గోస్పాడు ఎంపీపీ అర్థర్ సైమన్, శెట్టి ప్రభాకర్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి, పురుశోత్తమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నుండి పట్టువస్త్రములు సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి03, పభాతవార్త :** శ్రీశైలమహక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోహోత్స వాలను పురస్కరించుకోని మూడవ రోజు ఆదివారంనాడు దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి విజయవాడ వారిచే శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను ఆ దేవస్థానం మండలి ఆధ్యక్షులు కె.రాంబాబు, కార్యనిర్వహణాదికారి కె.ఎస్.రామరావు, అర్చకస్వాములు, వేదపండితులు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు సిబ్బంది ఈ పట్టు వస్త్రాల సమర్పణలో పాల్గోన్నారు.



కాగా ఈ సమర ్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, అదికారులు, అర్చకస్వాములు, వేదపండితులు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజాలు నిర్వహించడం జరిగింది. అనంతరం మేళతాళాలతో సంప్రదాయబద్దంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు, ఈఓ, మాట్లడుతూ గత కోన్ని సంవత్సరాలుగా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం తరుపున అనవాయితీగా పట్టువస్త్రాలను సమరి ్పంచడం అనవాయితీగా అన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో వారికి వేదపండితులు వేధశీర్వచనం వల్లించగా, అర్చకస్వాములు తీర్థప్రసాదాలు అందించారు. తదుపరి వారికి శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడింది తెలుగుదేశం పార్టీయే



**కర్నూలు న్యూసిటి, మార్చి 3, ప్రభాతవార్త:** అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడింది తెలుగుదేశం పార్టీ అని టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు ఆదివారం డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అధ్వర్యంలో డోన్‌లోని సాయి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కార్యచరణపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మున్సిపల్ మాజీ వైస్ చైర మ్‌న్ కేసన్నగౌడ్, వెంకటరమణ అచారి, డోన్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్యాపిలి మండల అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, డిష్ రఫీ, గురుస్వామి, కిరణ్‌యాదవ్ టిడిపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈసందర ్భంగా వై నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ బిసిలకు నందమూరి తారకరామారావు నుండి టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు వరకు బిసిలకు ప్రత్యేక స్థానం కల్పించింది. బిసిల బిసి కులాల్లో అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడింది తెలుగుదేశం పార్టీ. ఈవైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి బిసిలను ఎదగనివ్వకుండా అనగదొక్కుతున్నారని పేర్కొన్నారు. 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి వాటికి ఎలాంటి నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన ఈవైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదామని డోన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని నియమించడం జరిగింది. ఆత్మీయ సభను చూసి ఓర్వలేక బుగ్గన అనుచిత వ్యాఖ్యాలు చేశారన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు రాబోయేది రాబోయేది టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఖాయమన్నారు. ఈనెల 5న జరిగే జయహో బిసి మహాసభకు టిడిపి పెద్దల అధ్వర్యంలో బిసిలు పెద్ద ఎత్తున డోన్ నియోజకవర్గం నుండి పాల్గొనబోతున్నట్లు తెలిపారు. డోన్‌ను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ కోట్ల, కేఈ కుటుంబాలే అని పేర్కొన్నారు.

# ప్రశాంత పోలింగ్ నిర్వహణకు సహకరించండి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు గ్రామస్థులు సహకరించాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆళ్లగడ్డ నంద్యాల ప్రాంతాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డిలు సందర్శించి గ్రామస్థులతో ముచ్చటించారు. తొలుత ఆళ్లగడ్డ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అహోబిలం గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రం, ఆళ్లగడ్డ మండలం బాచేపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఆళ్లగడ్డ టౌన్‌లో ఎద్దుల పాపమ్మ హైస్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్లను తనిఖీచేసి అధికారులకు పలు అదేశాలు జారీచేశారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్ట ్రరు మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల పోలింగ్‌ను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సే ్వచ్ఛా వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులకు సహకరించాలని గ్రామస్థులను కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భ ద్రత ఏర్పాట్ల మధ్య పోలింగ్



నిర్వహించెందుకు అన్నిరకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని కలెక్టరు తెలిపారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సున్నితమైన అతిసున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ప్రతిఒక్కరు ప్రశాంత వాతావరణంలో తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో అల జడులు సృష్టించినా, ప్రోత్సహించినా పోలీస శాఖ కఠినచర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. గ్రామస్థాయిలో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. వ్యక్తిగత తగాదాలకు పోకుండా ఘర్షణలకు పాల్పడ కుండా ఉండాలన్నారు. శాంతిభద్రతలకు విఘాం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నంద్యాల రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్ కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను తనిఖీచేసి అక్కడి గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేలా ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టరు, ఎస్పీలు విజ్ఞప్తి చేశారు.

# ఐసెట్-24 అర్హత నోటిఫికేషన్ విడుదల

**నంద్యాల విద్య, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో ఎంబిఎ, ఎంసిఎ కోర్సులో ్ల ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-24 అర్హత నోటిఫికేషన్‌ను శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటి విడుదల చేసిందని యూనివర్శిటి రిజిస్ట్రార్ తెలిపారు. విద్యార్థులు మార్చి 6వ తేది నుండి వచ్చే నెల ఏప్రిల్ 7 వరుకు ఎలాంటి జరిమాన లేకుండా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మే నెల 6, 7 తేదిల్లో ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఇందుకు ప్రవేశ రుసుం ఫీజులు ఓసిలు రూ.650లు, బిసిలు రూ,600లు, ఎస్సీ, ఎస్టీలు రూ.550లు ఫీజులు చెల్లించి ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

# పుట్టిన బిడ్డకు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలి

**నంద్యాల క్రైం, మార్చి 3, ప్రభాతవార్త:** అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత ్సరాలలోపు పిల్లందరికి పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని పోలియో మహామ్మారీని తరిమికొట్టాలని జిల్లా కలెక్టరు శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. పల్స్‌పోలియో సందర ్భంగా పట్టణంలోని నలంద స్కూల్ నందు ఏర్పాటుచేసిన పల్స్‌పోలియో కలెక్టరు, ఎస్పీలు పాల్గొని పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4, 5 తేదిల్లో వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి



పల్స్‌పోలియో చుక్కలు వేసే కార్యక్రమాని చేపడతారని పేర్కొన్నారు. ఈకార్యక్రమాన్ని ప్రతిశిశు తల్లి ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ వెంకటరమణ, డా.ప్రసన్న లక్ష్మీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న స్పెషల్ చీఫ్ సెక్రటరి

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి03, ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంను ఆదివారంనాడు ఏపి స్పెషల్ చీఫ్ సెక్రటరి పూనం మాల కొండయ్య ఐ.ఎ.ఎస్ వారు శ్రీశైలం మల్లన్న క్షేత్రంకు చేరుకున్నారు. వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ ఈఓ డి.పెద్దిరాజు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం ప్రముఖులు శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో వారికి ఆలయ ఈఓ ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

# నేటి నుండి పదవతరగతి హాల్‌టిక్కెట్ల డౌన్‌లోడ్

**నంద్యాల విద్య, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పదవతరగతి పబ్లిక్‌పరీక్షలు ఈనెల 18 నుంచి ప్రారంభం అవుతున్నాయి. అందుకు సంబంధించిన హాల్‌టిక్కెట్‌లను బోర్డు అఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్ నుంచి సోమవారం నుండి హాల్‌టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టరు డి దేవేందర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. పరీక్షలకు హాల్‌టిక్కెట్‌లు తప్పనిసరి అని అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల నుండి స్కూల్ కోడ్, పాస్‌వర్డు దా ్వరా డౌన్‌లోడ్ చేసుకోవాలని అదేశించారు. విద్యార్థులు కూడ సోమవారం మధ్యాహ్నం నుండి పదవతరగతి బోర్డుకు సంబంధించిన వెబ్‌సైట్ నుండి విద్యార్థి పేరు, పుట్టిన తేది, పాఠశాల పేరును నమోదుచేసి హాల్‌టిక్కెట్‌ను డౌన్‌లోడు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సంబంధించిన హాల్‌టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందించాలని సూచించారు. ఇందుకు జిల్లా విద్యాశాఖ ఎంఈఓలు, డిప్యూటి డిఈఓలు, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదేశించారు.

# రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై వైకాపా జెండా ఎగురవేయడం తథ్యం..!

## - వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి

**ఆలూరు, మార్చి 3, ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై వైకాపా జెండా ఎగురవేయడం తథ్యమని ఆలూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్ ్జ విరుపాక్షి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండలం బల్లూరు గ్రామానికి చెందిన 50కుటుంబాలు, దేవనకొండ మండలం తెర్నేకల్, కరివేముల, గుమ్మరాళ్ల గ్రామాలనుండి తెదేపా యువ నాయకులు 100మంది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ నుండి వైకాపా పార్టీలోకి చేరారు. వారికి ఆలూరు ఇంచార్ ్జ విరుపాక్షి



వైసిపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఆలూరులో వైకాపా జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిఒక్క కార్యకర్త పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను జీవితాంతం గుర్తుంచుకుంటానన్నారు. తన విజయానికి ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఆలూరు పట్టణంలోని కోయనగర్, మెయిన్‌బజార్, మారెమ్మకట్ట వీధులలో వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి గడపకు వెళ్లి వైకాపా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. తనను ఆదరిస్తే అండగా ఉంటానన్నారు. అంతకుముందు వైకాపా యువ నాయకుడు పెట్రోల్ బంకు కిషోర్ ఆధ్వర్యంలో విరుపాక్షి ముందస్తు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తనకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ చిన్న ఈరన్న, కోకన్వీనర్ అరికెర వీరేష్, గృహ సారథులు, సీనియర్ నాయకులు కొట్టాల రాజు, జేసిఎస్ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు దిశ నిర్దేశం స్ఫూర్తినిచ్చే నాయకుడు జగన్

## - 6వ వార్డులో జనసేనను వీడి వైసీపీలోకి యువత చేరిక

**నంద్యాల క్రైం, మార్చి 3, ప్రభాతవార్త:** యువతకు దిశా నిర్ధేశ్యం, స్ఫూర్తినిచ్చే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పాలనకు అకర్షితులైన యువత జగనన్న అడుగుజాడల్లో నడవడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఆదివారం పట్టణంలోని 6వ వార్డుకు చెందిన టిడిపి, జనసేన పార్టీకి చెందిన యువత పెద్ద ఎత్తున స్థానిక వైసీపీ కౌన్సిలర్ పురంధర్ కుమార్, తండ్రి మాజీ కౌన్సిలర్ భీమనపల్లి వెంకటసుబ్బయ్య అధ్వర్యంలో శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు వేసి ఎమె ్మల్యే సాధారంగా ఆహ్వానించారు. జనసేన, టిడిపి నుండి వైసీపీలోకి రావడం శుభపరిణామం అన్నారు. ఇక నుండి వలసల పరంపర ప్రారంభమయిందని ప్రతిపక్ష పార్టీలు ఈప్రభావంలో కొట్టుకుపోవడం ఖాయమన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ జెండా ఎగురవేయడం తథ్యమన్నారు. మా విజయం ఎటువైపు ఉందో ముందే సంకేతాలు కనిపిస్తున్నాయన్నారు. అఖండ విజయం వైసీపీదే అని పేర్కొన్నారు. వైసీపీలోకి నాగేంద్ర, జోసఫ్, రబ్బాని, సాయి వెంకటేశ్వర్లు, రాంమోహన్, ఆనంద్, ప్రకాష్ మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు చేరారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం

## - ఎన్ఎండీ.ఫరూక్

**నంద్యాల, 03 మార్చి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యువతకు ఉద్యోగ కల్పన, ఉపాధి కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి, మాజీ మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణం క్రాంతినగర్‌కు చెందిన దీపక్ రెడ్డి, బాల రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో 200మంది యువకులు ఎన్ఎండీ.ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్ ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు. వీరికి పార్టీ కండువా కపి ్ప పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక్క పరిశ్రమను ఏర్పాటు చేయలేదని చదువుకున్న వారిని నిరుద్యోగులుగా మారుస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు యువత ముందుండి పోరాటం చేసి తెదేపాను అధికారంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కేవలం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని యువత తెదేపాకు ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని ఫరూక్ పిలుపునిచ్చారు.



# రెండు చుక్కలు నిండు జీవితానికి తోడ్పాటునందిస్తుంది : జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల, 03 మార్చి, ప్రభాతవార్త:** రెండు పోలియో చుక్కలు నిండుజీవితానికి తోడ్పాటునందిస్తుందని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలో సమీపంలోని నలంద పాఠశాలలో చంటిపిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ శ్రీనివాసులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5సంవత్సరాలలోపు



చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధి బారిన పడకుండా పిల్లలను కాపాడుకోవాలని సూచించారు. అలాగే సిబ్బంది ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేసేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పోలియో చుక్కలు వేయించుకోని వారిని గుర్తించి ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు 4,5 తేదిలల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డా.వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డా.ప్రసన్నలక్ష్మి, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడుమూరులో వైకాపా జెండా ఎగుర వేస్తా..

## - హ్యాట్రిక్ సాధించి జగనన్నకు కానుకగా అందజేస్తా : కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

**గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో మళ్లీ కోడుమూరు అసెంబ్లీ గడ్డపై వైకాపా జెండాను ఎగుర వేసి హ్యాట్రిక్ సాధించి ఈ గెలుపును జగనన్నకు కానుగగా అందజేస్తానని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన గూడూరులో నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ అస్లాం అధ్యక్షతన ఆత్మీయ సభను నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైకాపా అధ్యక్షుడు బివై రామయ్య, కోడుమూరు అసెంబ్లీ వైకాపా ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కోట్ల హర్ష మాట్లాడుతూ పార్టీలో కష్టపడి



పనిచేసిన వారికి గుర్తింపు ఎప్పటికీ ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికలల్లో ్ల అందరూ కలిసి కుట్టుగా పనిచేసి వైకాపాను గెలిపించాలని పిలుపునిచ్చారు. గత 2014లో వచ్చిన మెజార్టీని అధికమించాలని సూచించారు. జిల్లా వైకాపా అధ్యక్షుడు బివై రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ప్రజలకు అందించిన ప్రజాసంక్షేమ పథకాలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనతో వచ్చే ఎన్నకల్లో రాష్ట్రంలో 175 స్థానాలకు 175 స్థానాలు సాధించడమే వైకాపా ధ్యేయంగా పెట్టుకుందని పార్టీ శ్రేణులకు గుర్తు చేస్తూ ఆ దిశగా మనమంతా అడుగులు ముందుకు వేయాలనా ్నరు. స్థానిక వైకాపా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపీ గెలవలేక వైకాపాపై బురదజల్లే ప్రసంగాలు చేస్తున్నారన్నా రన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో వైకాపా పార్టీలో ఎలాంటి వర్గ పోరు లేదన్నారు. ఎన్నికల్లో టీడీపీ పార్టీని చిత్తుగా ఓడిస్తామని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు లక్ష్మన్న, కౌన్సిలర్లు ఖలీల్ భాష, నందకిశోర్, మద్దిలేటి, టీచర్ కిశోర్, కో ఆప్షన్ మెంబర్ మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి.. తాగునీటి కష్టాలు..!

## - వాటర్‌మెన్ నిర్లక్ష్యం.. గ్రామస్తులకు శాపం..

## - సమస్య విన్నవించినా పట్టించుకోని అధికారులు

**ఆదోని రూరల్, మార్చి 3, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో నీటి సమస్యలు లేకుండ ఉండాలనే ఉద్దేశ్యంతో వేల కోట్లు ఖర్చు చేసి బోర్లను మరియు కొత్త కొళాయి పైప్‌లైన్లను, కొన్ని పైపులకు మరమత్తులను చేయడం జరిగింది. జిల్లాస్థాయి అధికారులు గ్రామాల్లో నీటిఎద్దడి లేకుండా చూసుకోవాలని పలు సమావేశాల్లో అధికారులను ఆదేశించినా ఆదేశాలు మాత్రం ఎక్కడ అమలు కావడం లేదని దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది. నియోజకవర్గ పరిధిలో మంత్రికి గ్రామంలో తాగునీరు వారానికి ఒకసారి వస్తాయని గ్రామ స్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అయితే నెమలికల్లు స్కీం(పెసలబండ స్కీం) ద్వారా వచ్చిన తాగునీటిని గ్రామంలో వాటర్ లైన్‌మెన్ నీటిని సక్రమంగా వదలకుండ గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గ్రామప్రజలు వాపోతున్నారు. ఇదే విషయమై గడపగడప కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి గ్రామంలో పర్యటించినప్పుడు ఆయన దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని అయితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా కూడా వాటర్ లైన్‌మ్యాన్ విధి నిర్వహణ మారలేదని ఇప్పటికైనా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లైన్‌మ్యాన్ ఈ విధంగా చేయడం వల్ల ఒకవైపు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని.. మరోవైపు ప్రభుత్వానికి చెడ్డ మచ్చ వస్తుందని గ్రామస్తులు ఆరోపించారు. ఏదేమైనా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి వారిపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో..వేచిచూడాల్సి మరి..!

**పనులు మానుకుని నీటి కోసం ఉండాలి : రామాంజి, మంత్రికి**

తాగునీటి కోసం పనులు వదులుకుని ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. నీరు రాని సమయంలో సుదూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. వచ్చిన తాగునీటిని కూడా వాటర్ లైన్‌మ్యాన్ సక్రమంగా అందించకపోవడంతో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. ఇలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.



# పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం



**బనగానపల్లె, మార్చి3, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. అలాగే మండలంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 44 పల్స్‌పోలియో బూత్‌లను మెడికల్ ఆఫీసర్ శివశంకరుడు, ఎంపీహెచ్‌ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 0-5 సంవత్సరాలలోపు పిల్లలందరికి పల్స్‌పోలియో చుక్కలు వేయించాలన్న ప్రచార కార్యక్రమానికి స్పందనగా పలు ప్రాంతాల్లో చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలను పోలియో కేంద్రాల వద్దకు వచ్చి తల్లిదండ్రులు వేయించారు. మొత్తం 5151 మంది చిన్నారులను 0-5సంవత్సరాల లోపు చిన్నారులు ఉన్నవారిగా గుర్తించగా 5047 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి డాక్టర్ శివశంకరుడు తెలిపారు. మొబైల్ టీమ్‌ను కూడా పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. బనగానపల్లె ఎంపిడివో శివరామయ్య చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి, సూపర్‌వైజర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.